KR TV

# మన క్రాంతి


ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి:1 సంచిక:14 శనివారం, డిసెంబర్ 14, 2024 ఎడిటర్ : సందెపల్లి క్రాంతికుమార్ పేజీలు : 8 వెల : 3 రూ/-

## నేటి మాట

బలం ఉండి లాభం లేదు
తెలివి దానికి తోడు
లేకపోతే జాగ్రత్త
పాటించకపోతే
బలహీనమైన శత్రువు కూడా
మనల్ని ఓడించగలడు
- చాణక్య నీతి






# అరెస్ట్.. బెయిల్

**ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్టుతో ఒక్కసారిగా సినిమా ఇండస్ట్రీ షాక్ అయింది. ఎలాంటి హడావుడి లేకుండా కూల్‌గా హీరో ఇంటికి వెళ్లిన చిక్కడపల్లి పోలీసులు అరెస్టు విషయాన్ని చెప్పారు. రెండు సెక్షన్‌ల కింద అల్లు అర్జున్‌పై కేసులు పెట్టిన పోలీసులు చర్యలు తీసుకున్నారు.**

**హైదరాబాద్, క్రాంత్ న్యూస్:** సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ ను హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం జూబ్లీహిల్స్ లోని తన ఇంటి వద్దే చిక్కడిపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 'పుష్ప2' సినిమా చూసేందుకు వచ్చిన మహిళా అభిమాని మరణించిన విషయం తెలిసిందే. మొత్తం నాలుగు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. పుష్ప 2 సినిమా డిసెంబర్ 5న విడుదలవగా డిసెంబర్ 4న ప్రిమియర్ షో చూసేందుకు అల్లు అర్జున్ సంధ్య థియేటర్ వెళ్లాడు. ఈ క్రమంలోనే తమ అభిమాన హీరోను చూడటానికి అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ నేపథ్యంలోనే రేవతి అనే మహిళా తన కొడుకు, భర్తతో కలిసి సంధ్య థియేటర్ కు వచ్చారు. అయితే అభిమానుల తాకిడి ఎక్కువకావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో రేవతి, 7 ఏళ్ల శ్రీ తేజ్ కిందపడిపోయారు. ఈ తొక్కిసలాటలో రేవతి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. శ్రీ తేజ్ ప్రస్తుతం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై చిక్కడపల్లి పీఎస్ లో కేసు నమోదైంది. కుమార్తె, కుమారుడు తీవ్రంగా గాయపడడంపై ఎం. భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిక్కడపల్లి పోలీసులు ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశారు. 105 సెక్షన్ ప్రకారం నాన్ బెయిల్ కేసు నమోదైంది. BNS 118(1) రెడ్ విత్ 3/5 సెక్షన్ల కింద పదేళ్లపాటు శిక్ష పడే అవకాశం ఉంది. ఉదయం 11గంటల 45నిమిషాలకు హైదరాబాద్ పోలీసులు అల్లు అర్జున్ ఇంటికెళ్లారు. ఆ తర్వాత అరెస్ట్ చేస్తున్నట్లు ఆయనకు చెప్పారు. అయితే.. పోలీసుల తీరును అల్లు అర్జున్ ఖండించారు. బెడ్రూమ్‌లోకి వచ్చేస్తారా అంటూ నిలదీశారు. దాంతో.. తొక్కిసలాట కేసు గురించి పోలీసులు.. అల్లు అర్జున్‌తో చర్చించారు. 12గంటల 15నిమిషాలకు జూబ్లీహిల్స్ నివాసంలో అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు.. అక్కడి నుంచి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ చేసి తీసుకెళ్తున్న సమయంలో ఆయన సతీమణి స్నేహారెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. పోలీసులు ఇంటికి రాగానే ఆమె టెన్షన్ పడ్డారు. ఈ క్రమంలో.. స్నేహారెడ్డి భుజం తట్టి ధైర్యం చెప్పారు. అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్లే సమయంలో స్నేహారెడ్డి కన్నీరు పెట్టుకున్నారు. ఇక..

2లో..

# టాలీవుడ్ మీద రేవంత్ కక్ష కట్టాడా?

(శ్రీధర్ యాలాల - విశ్లేషకులు )



తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు సర్వత్రా ఆసక్తికరంగా మారాయి. ఓ వైపు.. మంచు ఫ్యామిలీ ఫైటింగ్ ఎపిసోడ్ నడుస్తుండగానే.. మరోవైపు జాతీయ అవార్డు గ్రహీత, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను ఉన్నట్టుండి అరెస్ట్ చేయటం ఒక్కసారిగా అందరినీ షాక్‌కు గురిచేసింది. డిసెంబర్ 4న పుష్ప-2 ప్రీమియర్ సందర్భంగా సంధ్య థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మరణించిన ఘటన నేపథ్యంలో.. అల్లు అర్జున్‌పై సెక్షన్ 109, 118 (1) సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి.. ఈరోజు (డిసెంబర్ 13న) హడావిడిగా చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. అది కూడా.. బట్టలు మార్చుకుంటానని చెప్పినా సరే.. బెడ్ రూం వరకు వెళ్లి మరీ పోలీసులు అదుపులోకి తీసుకోవటం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. అయితే.. ఈ ఎపిసోడ్‌లో చివరికి అల్లు అర్జున్‌కు బెయిల్ మంజూరు కావటం పుష్ప సినిమాల్లోని ట్విస్ట్‌ను తలపించింది.ఇదంతా సరే కానీ.. అసలు ఇంత హడావుడిగా అల్లు అర్జున్‌ని అరెస్ట్ చేయటం.. అది కూడా శుక్రవారం మధ్యాహ్నం సమయంలో అదుపులోకి తీసుకోవటం.. పైగా ఏమాత్రం వర్తించని సెక్షన్ల కింద కేసులు నమోదు చేయటం.. బెడ్ రూమ్ వరకూ వెళ్లి అరెస్ట్ చేసి.. హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పైన తీర్పు వచ్చేంతవరకు కూడా ఆగకుండా.. ఆగమేఘాల మీద రిమాండ్ విధించి చంచల్‌గూడా జైలుకు పంపించటాన్ని చూస్తుంటే.. ఈ కేసులో ప్రభుత్వం స్పెషల్ ఇంట్రెస్ట్ కనబరిచిందా అనే అనుమానాలు సగటు అభిమానుల మెదళ్లలో మెదులుతున్నాయి. ఈ సందర్భంలోనే.. రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పడినప్పటి నుంచి తెలుగు ఇండస్ట్రీపై.. టాలీవుడ్ సెలబ్రిటీలపై కఠినంగా వ్యవహరిస్తున్న తీరుకు సంబంధించిన చర్యలను చర్చకు తీసుకొస్తున్నారు. అసలు టాలీవుడ్ మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు ఇంత కక్ష కట్టింది..? అసలు ఎక్కడ చెడింది..? అన్న చర్చోపచర్చలు ఇప్పుడు జోరుగా సాగుతున్నాయి. "టాలీవుడ్ వర్సెస్ రేవంత్ రెడ్డి సర్కార్" అన్న చర్చ.. అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేయటంతోనే మొదలైందని కొందరు గుర్తుచేస్తున్నారు. రేవంత్ రెడ్డి సర్కారు తీసుకొచ్చిన హైడ్రాలో భాగంగా.. నాగార్జున ఎన్ కన్వెన్షన్ మీదికి ప్రభుత్వం బుల్డోజర్లు పంపించి.. అర్జెంటుగా నేలమట్టం చేయటం అప్పట్లో ఓ సంచలనంగా మారింది. అయితే.. అది ఎప్పటి నుంచో

2లో..


### ఆ లాజిక్ ప్రకారం రేవంత్ రెడ్డిని కూడా జైల్లో పెట్టాలి: కేటీఆర్

2లో..



### అల్లు అర్జున్ అరెస్ట్ రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతారాహిత్యం.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి..!

2లో..



### అల్లు అర్జున్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను: వైఎస్ జగన్

2లో..



### అల్లు అర్జున్‌ను క్రిమినల్‌లా అరెస్ట్ చేయటం అవమానకరం - కేంద్ర మంత్రి బండి సంజయ్

2లో..



# స్టార్ల కోసం ప్రత్యేకంగా ఏముండదు

**- సీఎం రేవంత్**



హీరో అల్లు అర్జున్ అరెస్ట్ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఆజ్ తక్ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. ఫిల్మ్ స్టార్లు, పొలిటికల్ స్టార్ల కోసం ప్రత్యేకంగా ఏముండదని చెప్పారు. జనం ప్రాణం పోయింది.. అయినా కేసు పెట్టొద్దా అంటూ కామెంట్స్ చేశారు. హీరో అల్లు అరెస్ట్ వ్యవహారం సంచలనంగా మారింది. అరెస్ట్ ను పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఖండిస్తున్నారు. అయితే ఈ కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. శుక్రవారం ఆజ్ తక్ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన%ౌ% దేశంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఉంది.. దానికి అనుగుణంగానే చట్టం పనిచేస్తుందని చెప్పారు."అల్లు అర్జున్ అరెస్టు చేసామంటున్నారు. అక్కడ మహిళ చనిపోయింది, ఆమె కొడుకు ఇంకా జీవన్మరణ సమస్యతో బాధపడుతున్నాడు. సల్మాన్ ఖాన్, సంజయ్ దత్ వంటి హీరోలు ఎందుకు అరెస్ట్ అయ్యారు..? సంధ్య థియేటర్ ఘటనపై క్రిమినల్ కేసు బుక్ అయింది. పది రోజుల తర్వాత పోలీసులు అల్లు అర్జున్ ఇంటికి వెళ్లారు. జనం ప్రాణం పోయింది అయినా కేసు పెట్టొద్దా..?" అని సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్ చేశారు. ఫిలిం స్టార్లు, పొలిటికల్ స్టార్ల కోసం ప్రత్యేకంగా ఏముండదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. "కారులో వచ్చి సినిమా చూసి వెళ్తే ఎటువంటి సమస్య ఉండకపోయేది. కానీ కారులోంచి బయటికి వచ్చి చేతులుపి హడావిడి చేశారు.

2లో..

# రేవంత్ పేరు మర్చిపోతే జైలుకే

అల్లు అర్జున్ అరెస్ట్‌తో ప్రస్తుతం సోషల్ మీడియాలో.. పెద్ద వార్ మొదలైపోయింది. కాగా అల్లు అర్జున్ ని సంధ్య థియేటర్.. ఘటన కారణంగా.. చిక్కడిపల్లి పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ నేపథ్యంలో.. ఈ అరెస్ట్ కి సంబంధించి ఒక కథ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. ఈ మధ్య జరిగిన పుష్పా సినిమా సక్సెస్ మీట్ తో..తెలంగాణ ప్రభుత్వానికి అల్లు అర్జున్ థ్యాంక్స్ చెప్పారు. అయితే ఈ సందర్భంగా.. అల్లు అర్జున్ మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం.. అంటూ ఆపేశారు. ఆయనకు అక్కడ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేరు గుర్తుకు రాలేదు. దీంతో కాసేపు నీళ్లు తాగడానికి సమయం తీసుకుని.. తర్వాత రేవంత్ రెడ్డికి థ్యాంక్స్ చెప్పారు. ఇక ఆ సక్సెస్ మీట్ దగ్గర నుంచి.. నెటిజన్లు దీనికి సంబంధించిన వీడియోను షేర్ చేస్తూ ముఖ్యమంత్రి పేరును అల్లు అర్జున్ మరిచిపోయారని కామెంట్స్ పెద్ద సాగారు. ఈ క్రమంలో.. ఇప్పుడు ఇంత అత్యవసరంగా అల్లు అర్జున్ ని అరెస్ట్ చేయదానికి.. ఆ మాటలు కూడా మనసులో పెట్టుకోవడం కారణం అవ్వచ్చు అని కొంతమంది సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు.

అల్లు అర్జున్ అరెస్టు అయిన ఓ వార్తకు సంబంధించి.. బీఆర్ఎస్ నేత, మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి తనయుడు.. మరోసారి పేరు మర్చిపోడని ఇచ్చిన రిప్లయ్ ఇవ్వడం ప్రస్తుతం వైరల్ గా మారుతోంది. అయితే ఈ అంశంపై పోలీసులకు.. ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి సంకేతాలు .. ఆదేశాలు వెళ్లలేదని తెలుస్తోంది. సెలబ్రిటీలు తప్పులు చేసినా.. పోలీసులు ఏమి చేయకుండా చూస్తూ ఉండరన్న ఓ గట్టి సందేశాలన్ని పంపాలన్న ఉద్దేశం, కేసు తీవ్రత కారణంగానే.. అల్లు అర్జున్ ని అరెస్టు చేసినట్లుగా చెబుతున్నారు.

# కేటీఆర్ అరెస్ట్ తప్పదా



ఫార్ములా ఈ రేసు కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గవర్నర్ నుంచి అనుమతి రావడంతో ఏసీబీ ఇక విచారణను ప్రారంభించనుంది. మొదట కేటీఆర్‌కు నోటీసు ఇచ్చి విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ రేసింగ్‌లో భారీ స్కాం జరిగినట్లు రేవంత్ సర్కార్ గుర్తించింది. నిబంధనలకు విరుద్ధంగా నిధుల చెల్లింపులు జరిగాయని విచారణలో బయటపడింది. రిజర్వ్ బ్యాంక్ అనుమతి లేకుండానే విదేశీ కంపెనీతో ఒప్పందం, చెల్లింపులు జరిగినట్లు తేలింది.ఆర్థిక శాఖ అనుమతి లేకుండానే గత ప్రభుత్వం చెల్లింపులు చేసిందని... నిబంధనలకు విరుద్ధంగా

2లో..

# మోహన్ బాబుకు షాక్..

**ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా.!**



టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబు తెలంగాణ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. జల్‌పల్లిలో ఉన్న తన నివాసంలో జర్నలిస్టుపై దాడి ఘటనకు సంబంధించి ఆయనపై పహాడీ షరీఫ్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో మొదట మోహన్ బాబుపై 118(1) బీఎన్ఎస్

2లో..

## 'ఒకే భారతదేశం, సమున్నత భారతదేశం'

# స్ఫూర్తితో మహా కుంభమేళా

కులమతాలకు అతీతంగా ప్రజలందర్నీ ఏకం చేసే మహా యజ్ఞమే కుంభమేళా అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. "ఒకే భారతదేశం, సమున్నత భారతదేశం" అనే సందేశాన్ని సంగమ స్నానం ద్వారా దేశవాసులు చాటుతారని అన్నారు. ఎంతరెందరో సాధువులు, సన్యాసులు, రుషులు, పండితులు, సాధారణ ప్రజానీకం కలిసికట్టుగా మూడు నదుల సంగమంలో

2లో..



# టాలీవుడ్ మీద రేవంత్ కక్ష కట్టాడా?

నడుస్తున్న వివాదం కాబట్టి.. అందులోనూ ఆక్రమణ అన్న ఆరోపణలు కూడా ఉండటంతో.. సినిమా సెలెబ్రిటీలు ఎవ్వరూ స్పందించలేదు. ఈ ఘటనతో.. అటు ప్రభుత్వానికి, ఇటు హైడ్రాకు మంచి మైలేజీనే రావటం గమానార్హం. ఆక్రమణలు చేస్తే సామాన్యులు, సెలెబ్రిటీలు అన్న తేడా లేదని ప్రభుత్వం కూడా గట్టిగానే క్లెయిమ్ చేసుకుని మైలేజీ తెచ్చుకుంది. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు మరోసారి "టాలీవుడ్ వర్సెస్ రేవంత్ సర్కార్"గా మారి తీవ్ర దుమారమే రేపాయి. కేటీఆర్ మీద ఘాటు విమర్శలు చేద్దామనుకుని మంత్రి కొండా సురేఖ వదలిన వాగ్బాణాలు.. గురితప్పి అక్కినేని ఫ్యామిలీకి గుచ్చుకున్నాయి. ఫలితంగా.. ఆమెపై పరువు నష్టం దావాలు దాఖలు కావటమే కాకుండా.. రేవంత్ రెడ్డి సర్కారుకు కూడా గట్టిగానే డ్యామేజీ ఎదురైంది. ఈ ఘటనలో తెలుగు సినిమా లోకమంతా ఏకమై.. మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. మంత్రిపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్కారును బలంగానే డిమాండ్ చేసింది. అయితే.. ప్రభుత్వం మాత్రం కనీసం స్పందించలేదు. పిల్లి, ఎలుక సామెతలా.. స్పందిస్తే ఒక బాధ, స్పందించకుంటే మరో బాధ అనుకుందో.. లేక, ఎక్కువ లాగితే తెగిపోద్దేమో అనుకుందో.. సైలెంట్‌గా సైడైపోయి.. "మీరూ మీరు కొట్టుకు చావండి" అన్నట్టుగా అక్కినేని ఫ్యామిలీ, కొండా సురేఖ, కేటీఆర్‌కు వదిలేసింది. అయితే.. కొండా సురేఖ విషయంలో అప్పుడు స్పందించలేదు కానీ.. ఇండస్ట్రీ ఒక్కటై మాటల దాడి చేయటాన్ని మాత్రం మనసులో పెట్టుకున్న ప్రభుత్వం.. గద్దర్ అవార్డ్స్ విషయంలో, డ్రగ్స్ అవేర్‌నెస్ క్యాంపెయిన్ విషయంలో గట్టిగానే అక్కసు వెళ్లగక్కిందన్న వాదనలు వినిపించాయి. నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డ్స్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినా.. టాలీవుడ్ ఇండస్ట్రీ నుంచి ఎవరూ స్పందించలేదని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా అసహనం, అసంతృప్తి వ్యక్తం చేయటమే అందుకు కారణం. గద్దర్ అవార్డులను అడ్డం పెట్టుకుని.. కసి తీర్చుకున్నారంటూ సినీ అభిమానులు జోరుగా చర్చించుకున్నారు. మరోవైపు.. డ్రగ్స్ నిషేధంపై అవగాహన కల్పించేందుకు.. ప్రతి సినిమా విడుదల సమయంలో ఒక 2 నిమిషాల నిడివితో ఆ మూవీలోని నటీనటులతో వీడియో విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ పిలుపు మేరకు.. ఎన్టీఆర్, చిరంజీవి అలాంటి అగ్రతారలు వీడియోలు విడుదల చేయగా.. ఒకటి అర సినిమాలకు చెందిన నటులు వీడియోలు చేశారు. ఆ తర్వాత దాన్ని పూర్తిగా మార్చిపోయారు. ఈ విషయంపై కూడా రేవంత్ రెడ్డి.. గట్టిగానే వార్నింగ్ ఇచ్చారు. దీంతో.. పుష్ప-2 సినిమా విడుదల సందర్భంగా అల్లు అర్జున్ వీడియో విడుదల చేశారు. దానిపై స్పందించిన రేవంత్ రెడ్డి.. ట్విట్టర్ వేదికగా ప్రశంసించారు కూడా. ఇప్పుడు సంధ్య థియేటర్ ఘటనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూపిన స్పెషల్ ఇంట్రెస్ట్ చూస్తుంటే.. ఈ ఎపిసోడ్ విషయంలో అసలు సర్కార్ వ్యూహమేంటీ అన్నది మాత్రం ఎవరికీ అర్థం కావట్లేదు. జాతీయ అవార్డు గ్రహీత.. పుష్పతో నేషనల్ స్టార్‌గా ఎదిగి పుష్ప-2తో ఇంటర్నేషనల్ స్థాయికి చేరుకుంటున్న హీరోను అరెస్ట్ చేయటం వల్ల ప్రభుత్వానికి మైలేజీ కంటే డ్యామేజీనే ఎక్కువ ఉంటుందన్నది సగటు తెలంగాణ పౌరుడు చెప్తున్న మాట. పైగా.. దేశాన్ని విడిచి వెళ్లే ఛాన్స్ ఉన్న క్రిమినల్‌గా, సాక్ష్యాధారాలు తారుమారు చేసే అవకాశమున్న వ్యక్తిగా పరిగణించి సెక్షన్లు పెట్టి హడావుడిగా అరెస్ట్ చేయటం.. అది కూడా శని, ఆదివారాలు కోర్టుకు సెలవని తెలిసి శుక్రవారం మధ్యాహ్నం అరెస్ట్ చేయటం వెనుక ప్రభుత్వం ఏం ఆలోచించింది, ఈ ఎపిసోడ్‌తో సర్కారుకు ఏం మైలేజీ వస్తుందని భావించిందని జనాలు బుర్రలు బద్దలు కొట్టేసుకుంటున్నారు. అయితే.. నాడు హైడ్రా ఘటనలో అయినా.. నేడు బన్నీ అరెస్ట్ ఎపిసోడ్‌లో అయినా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యూహం ఒకటే అని తెలుస్తోంది. టాలీవుడ్ మొత్తం బిఆర్ఎస్ కి అనుకూలమని ముఖ్యంగా కేటీఆర్ కి దగ్గర అని అందుకే రేవంత్ రెడ్డి కక్ష కట్టాడు అని టాక్ వినిపిస్తుంది.

పైగా మొన్న జరిగిన పుష్ప ప్రీ రిలీజ్ కార్యక్రమంలో అల్లు అర్జున్ రేవంత్ రెడ్డి పేరు మర్చిపోయాడు. ఆ కోపం కూడా ఉంది అల్లు అర్జున్ అరెస్ట్ దాకా వెళ్ళిందని సోషల్ మీడియాలో రచ్చ జరుగుతుంది. కానీ మరోవైపు కాంగ్రెస్ అనుకూల మీడియా "సామాన్యులైనా, సెలెబ్రిటీలైనా చట్టం ముందు అందరూ సమానమే" అన్న పాలసీని ప్రభుత్వం అమలు చేస్తోందన్న విషయాన్ని జనాల్లోకి తీసుకెళ్లటమే లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్టు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పైగా అల్లు అర్జున్ లాంటి జాతీయ స్థాయి హీరోను అరెస్ట్ చేయటం వల్ల ప్రభుత్వానికి జరిగే డ్యామేజీ కంటే.. కొన్ని విషయాల్లో సర్కార్ కఠినంగా ఉంటుందన్న భయాన్ని అటు టాలీవుడ్‌తో పాటు జనాల్లోకి తీసుకెళ్లటం ద్వారా వచ్చే మైలేజీనే ప్రధానమని భావిస్తున్నట్టు విశ్లేషిస్తున్నారు. మరి.. అసలు గుట్టు పెరుమాళ్లకే ఎరుక అన్నట్టు.. ప్రభుత్వం వ్యూహమేంటన్నది మాత్రం ఆయనకే ఎరుక..!?

## అరెస్టు చేయాల్సి వస్తే ముందు రేవంత్ సోదరులనే అరెస్టు చేయాలి - హరీశ్‌రావు



జాతీయ అవార్డు విజేత అల్లు అర్జున్ అరెస్టును అరెస్టును బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. అసలు బెన్‌ఫిట్ షోలకు అనుమతి ఇచ్చింది ఎవరు.. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా సినిమా ప్రదర్శించింది ఎవరు అని ప్రశ్నించారు. సినిమా కోసం వెళ్లి తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని హరీశ్‌రావు అన్నారు. దీనికి అసలు కారకులు, రాష్ట్ర పాలకులే అని తెలిపారు. చర్యలు తీసుకోవాల్సింది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పైనే అని ఆయన స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి బ్రదర్స్ వేధింపుల వల్లే చనిపోతున్నా అని సూసైడ్ లెటర్ రాసి సీఎం సొంత గ్రామం కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సాయి రెడ్డి ఆత్మహత్య చేసుకుంటే రేవంత్ బ్రదర్స్‌ను ఎందుకు అరెస్టులు చేయరని ప్రశ్నించారు. రేషన్ కార్డు నిబంధనల వల్లే, రుణమాఫీ కాక ఆత్మహత్య చేసుకుంటున్నా అని సూసైడ్ లెటర్ రాసి మేడ్చల్ వ్యవసాయ కార్యాలయం వద్ద సురేందర్ రెడ్డి అనే రైతు ఆత్మహత్య చేసుకుంటే కారకుడైన రేవంత్ రెడ్డిని ఎందుకు అరెస్టు చేయరని నిలదీశారు. అరెస్టు చేయాల్సి వస్తే ముందు రేవంత్ రెడ్డి సోదరులను అరెస్టు చేయాలని అన్నారు. ఏడాది పాలనలో రైతులను బలిగొన్నందుకు ఎవరిని అరెస్టు చేయాలి? ఫుడ్ పాయిజన్లతో 49 మంది విద్యార్థులు చనిపోయారు. దీనికి ఎవరిని అరెస్టు చేయాలి? ఫార్మా సిటీ పేరుతో లగచర్ల గిరిజన బతుకులను ఛిద్రం చేశారు. దీనికి ఎవరిని అరెస్టు చేయాలి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. చట్టం అల్లు అర్జున్ విషయంలోనే కాదు ఎనుముల రేవంత్ రెడ్డి అండ్ బ్రదర్స్ విషయంలోనూ స్పందించాలని డిమాండ్ చేశారు. చట్టం ఎవ్వరికీ చుట్టం కాకూడదని వ్యాఖ్యానించారు.

## ఉత్సవాల తోపులాటలో భక్తులు పోతే దేవుడిని అరెస్ట్ చేస్తారా..? - ఆర్జీవీ

అల్లు అర్జున్ అరెస్ట్‌పై వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఎక్స్ వేదికగా స్పందించాడు. అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసిన అధికారులకి నేను 4 ప్రశ్నలు వేయాలి అనుకుంటున్నా. 1. పుష్కరాలు, బ్రహ్మోత్సవం లాంటి ఉత్సవాల్లో తోపులాటలో భక్తులు పోతే దేవుళ్ళని అరెస్ట్ చేస్తారా ? 2. ఎన్నికల ప్రచారాల తొక్కిసలాటలలో ఎవరైనా పోతే రాజకీయ నాయకులని అరెస్ట్ చేస్తారా ? 3. ప్రీ రిలీజ్ ఫంక్షన్స్‌లో ఎవరైనా పోతే హీరో, హీరోయిన్లని అరెస్ట్ చేస్తారా ? 4. భద్రత ఏర్పాట్లను పోలీసులు, ఆర్గనైజర్లు తప్ప సినీ నటులు, ప్రజా నాయకులు ఎలా కంట్రోల్ చెయ్యగలరు అంటూ ప్రశ్నలు వేశాడు.

## వీఆర్సీ సెంటర్ల నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ

**నెల్లూరు** అన్నదాతలకు అండగా వైకాపా ర్యాలీని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి, కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, రూరల్ ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి, మాజీ మంత్రి అనిల్ తదితరులు హాజరయ్యారు. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పెట్టుబడి సాయం కింద ఏడాదికి 13,500 ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే. – రైతులు చెల్లించాల్సిన ప్రీమియం కూడా జగన్ ప్రభుత్వమే చెల్లించింది. పెట్టుబడి సాయం పేరుతొ రైతులను చంద్రబాబు దగా చేస్తున్నారు. ఎరువులు కూడా టీడీపీ కార్యకర్తలు, వారీ సానుభూతి పరులకు మాత్రమే ఇస్తున్నారు. ఉచిత పంటల భీమా పథకాన్ని కొనగించాలని అన్నారు.రూరల్ ఇంచార్జి అనం విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులను మోసం చెయ్యడం నా నైజం అని చంద్రబాబు మరోసారి నిరూపించారు. యూరియా, ఎరువుల కోసం ప్రభుత్వం ముందుగానే డబ్బులు కట్టించుకోవడం దారుణం. ప్రభుత్వం వచ్చింది ఆరు మాసాలైనా.. ఇంతవరకు పెట్టుబడి సాయం ఇవ్వలేదు. రైతులను మోసం చేస్తే పుట్టగతులు ఉండవని చంద్రబాబుకి తెలిసినా.. హామీలను అమలు చెయ్యకపోవడం దారుణం. ఉచిత పంటల భీమాను అమలు చెయ్యాలని అన్నారు.

## నష్టపరిహారం అందలేదని భూనిర్వాసితుడి సెల్ఫీ ఆత్మహత్య

**నెల్లూరు** నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం గుడ్లూరు మండలం చేవూరు గ్రామానికి చెందిన నక్కల వినోద్ అనే రైతు సెల్ఫీ విడియో తీసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. పోర్టు కు భూములు ఇచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా తనకు పరిహారం లభించక పోవడం ఇటీవలే ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి పార్టీలో చేరినా తన భూమికి పరిహారం డబ్బులు ఇవ్వకుండా డిప్యూటీ కలెక్టర్ పద్మావతీ అడ్డుకున్నారని ఆరోపించారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు కూడా తనకు న్యాయం చేయలేదని తాను చనిపోతున్నా అని ఈ విషయాలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి చేరాలని సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు....

## 'ఒకే భారతదేశం, సమున్నత భారతదేశం' స్ఫూర్తితో మహా కుంభమేళా

పవిత్ర స్నానాలు ఆచరిస్తారని, కులాల మధ్య అంతరాయాలు, మత ఘర్షణలు ఇక్కడ మటుమాయమవుతాయని చెప్పారు. మహాకుంభమేళా ద్వారా దేశానికి, సమాజానికి సానుకూల సంకేతాలు వెళ్తాయన్నారు. ప్రయాగరాజ్‌లోని త్రివేణి సంగమం (గంగ-యమున-సరస్వతి కలిసే చోటు)లో శుక్రవారం ఉదయం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ప్రధాని అనంతరం జరిగిన 'మహాకుంభ్' కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.(వచ్చే ఏడాది జరిగే మహాకుంభ మేళా దేశ సంస్కృతి, ఆధ్యాత్మికతను సమున్నత శిఖరాలకు చేరుస్తుందన్న ఆశాభావాన్ని ప్రధాని వ్యక్తం చేశారు. మహాకుంభ మేళా విజయవంతానికి పాటుపడుతున్న వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులను ప్రధాని అభినందించారు. ప్రయాగరాజ్ గడ్డ సరికొత్త చరిత్రను సృష్టించడం ఖాయమని అన్నారు. ఒకే మాటలో చెప్పాలంటే మహాకుంభమేళాతో జరిగే ఈ ఐక్యతా మహాయజ్ఞం గురించి యావత్ ప్రపంచం చర్చించుకుంటుందన్నారు. ఎలాంటి కమ్యూనికేషన్ లేని రోజుల్లోనే మహాకుంభమేళా వంటి కార్యక్రమాలు సామాజిక మార్పులకు పునాది వేశాయని, ఇలాంటి సందర్భాలే దేశ ఐక్యతా సంకేతాన్ని దశదిశలా చాటుతాయని తెలిపారు. కుంభ్, ఇతర మతపరమైన తీర్థయాత్రలను గత ప్రభుత్వాలు సరైన అవగాహన లేక నిర్లక్ష్యం చేశాయని ప్రధాని విమర్శించారు. భక్తులు అనేక ఇక్కట్లకు గురయ్యేవారని, కానీ ఈసారి ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటోందని చెప్పారు. ఇప్పుడు భారత సంస్కృతిని గౌరవించే ప్రభుత్వాలు అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ ఉన్నట్టు తెలిపారు. రాబోయే కుంభమేళాకు సౌకర్యాల కల్పనను డబుల్ ఇంజన్ గవర్న్‌మెంట్ ఒక బాధ్యతగా తీసుకుంటుందని తెలిపారు. కాగా, ప్రధానితో పాటు ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనందిబెన్ పటేల్ పాల్గొన్నారు.

## అల్లు అర్జున్‌కు ఒక న్యాయం.. చంద్రబాబుకు ఒక న్యాయమా? - కేఏ పాల్

సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడంపై ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ స్పందించారు. వెంటనే అల్లు అర్జున్‌ను విడుదల చేయాలని.. లేకపోతే రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం తనకు వచ్చి హక్కుతో కోర్టులో రేపు ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేస్తానని హెచ్చరించారు. ఈ మేరకు ఒక వీడియోను రిలీజ్ చేశారు. తొక్కిసలాట జరిగిందని అల్లు అర్జున్‌ను అరెస్టు చేశారు సరే.. చంద్రబాబు పొలిటికల్ ర్యాలీలు నిర్వహించినప్పుడు ఎంతోమంది చనిపోయారని.. అప్పుడు ఆయనపై చర్యలు ఎందుకు తీసుకోలేదని కేఏ పాల్ ప్రశ్నించారు. నెల్లూరు జిల్లా కందుకూరులో చంద్రబాబు ర్యాలీ నిర్వహిస్తే 8 మంది మరణించారు.. గుంటూరులో ముగ్గురు చనిపోయారు.. గోదావరి పుష్కరాల సమయంలో చంద్రబాబు స్టంట్ చేసినప్పుడు తొక్కిసలాట జరిగి 23 మంది చనిపోయారని గుర్తుచేశారు. అప్పుడు చంద్రబాబును పోలీసులు అరెస్టు చేశారా? ఆయన్ను స్టేషన్‌కు తీసుకొచ్చారా? ఆయన్ను విచారించారా? అని నిలదీశారు. పవర్ పొలిటికల్ లీడర్‌ల విషయంలో ఒకలా.. సాధారణ ప్రజలు, నటుల విషయంలో మరొకలా వ్యవహరిస్తారా? అని కేఏ పాల్ మండిపడ్డారు. వెంటనే అల్లు అర్జున్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆయన్ను రిలీజ్ చేయాలని.. ఎందుకు అరెస్టు చేశారో చెప్పాలని కోర్టును ఆశ్రయిస్తానని హెచ్చరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం తనకు వచ్చి హక్కుతో కోర్టులో రేపు ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేస్తానని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం.. పొలిటికల్ కరప్షన్‌ను అంతం చేద్దామని పిలుపునిచ్చారు.

## కొనసాగుతున్న సమగ్ర శిక్షా అభియాన్ సిబ్బంది సమ్మె

**వికారాబాద్** సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎనిమిది రోజులుగా సమ్మె బాటపట్టారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన దీక్ష చేస్తున్నారు ఉద్యోగులు. సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు మద్దతుగా పీఆర్టీయూ నాయకులు దీక్షలో పాల్గొన్నారు . సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం నేరవేర్చాలని ఉద్యోగ , ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశాయి.సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులకు సమానం పనికి సమాన వేతనం తో పాటు పే స్కెల్, రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, ఆడ బిడ్డలు వారం రోజులుగా రోడ్డు పై కూర్చొని ఆందోళన చేస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదని, సీఎం రేవంత్ రెడ్డి పై తమకు పూర్తి నమ్మకం ఉందని, ఎప్పటికైనా తమను రెగ్యులర్ చేస్తారని మహిళా ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## జర్నలిస్టుల నిరసన

**రంగారెడ్డి** జల్ పల్లి ఫామ్ హౌస్ వద్ద సినీ నటుడు మోహన్ బాబు టీవీ9 జర్నలిస్టు రంజిత్ పై చేసిన దాడికి నిరసనగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు రాజేంద్రనగర్ సర్కిల్ పిల్లర్ నెంబర్ 143 నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కు జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు.మోహన్ బాబును వెంటనే అరెస్టు చేయాలని, గాయపడ్డ జర్నలిస్టుకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం కఠిన చట్టాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## బాలికపై అత్యాచారం చేసిన వృద్ధుడిని కొట్టి చంపిన గ్రామస్థులు

**నిజామాబాద్** నిజామాబాద్ – రెంజల్ మండలం వీరన్నగుట్టలో బాలికపై అత్యాచారం చేశాడంటూ ఓ వృద్ధుడిని గ్రామస్థులు కొట్టి చంపారు. ఓ బాలిక సరుకుల కోసం కిరాణా దుకాణానికి వెళ్లగా నిర్వాహకుడు ఆమెపై అత్యాచారం చేశాడు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు ఆగ్రహంతో అతడిపై దాడి చేశారు. బలమైన గాయాలు కావడంతో వృద్ధుడు మరణించాడు.. పోలీసులు గ్రామంలో పికెట్ ఏర్పాటు చేశారు

## ఆ లాజిక్ ప్రకారం రేవంత్ రెడ్డిని కూడా జైల్లో పెట్టాలి: కేటీఆర్

అల్లు అర్జున్ అరెస్ట్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. జాతీయ అవార్డు అందుకున్న అల్లు అర్జున్‌ని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని కేటీఆర్ ట్వీట్‌లో పేర్కొన్నారు. ఆయన అరెస్ట్ కావడం పట్ల తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. పుష్ప2 సినిమా రిలీజ్ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనకు అల్లు అర్జున్ ఎలా బాధ్యుడు అవుతారో చెప్పాలని ప్రశ్నించారు. లాజిక్ లేకుండా ఆయన్ని అరెస్ట్ చేయడాన్ని తప్పుపట్టారు కేటీఆర్. అంతే కాదు సంధ్య థియేటర్ దగ్గర ఘటనకు అల్లు అర్జున్ నిందితుడైతే ..హైడ్రా కూల్చివేతల సమయంలో చనిపోయిన ఇద్దరు మరణాలకు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యులు అవుతారని కేటీఆర్ ట్విట్టర్ ద్వారా కొత్త లాజిక్‌ని ప్రశ్నించారు.

## అల్లు అర్జున్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను: వైఎస్ జగన్

అల్లు అర్జున్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నానంటూ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. "హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం వల్ల ఆ కుటుంబానికి జరిగిన నష్టం ఎవ్వరూ తీర్చలేనిది. అదే సమయంలో దీనిపై అల్లు అర్జున్ తన విచారాన్ని వ్యక్తంచేసి, ఆ కుటుంబానికి అండగా ఉంటానంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించారు. అయితే ఈ ఘటనకు నేరుగా అతడ్ని బాధ్యుడ్ని చేయడం ఎంతవరకు సమంజసం? తొక్కిసలాట ఘటనలో ఆయన ప్రమేయం లేకపోయినా అర్జున్‌పై క్రిమినల్ కేసులు బనాయించి, అరెస్టు చేయడం సమ్మతంకాదు. అల్లు అర్జున్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను" అని జగన్ ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

## అల్లు అర్జున్‌ను క్రిమినల్‌లా అరెస్ట్ చేయటం అవమానకరం - కేంద్ర మంత్రి బండి సంజయ్

అల్లు అర్జున్ అరెస్టుపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్ కూడా ట్విట్టర్ వేదికగా స్పందించారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనకు ప్రభుత్వ వైఫల్యమే కారణమని బండి సంజయ్ కుమార్ తెలిపారు. జాతీయ అవార్డు గ్రహీత అల్లు అర్జున్‌ను కనీసం బట్టలు కూడా మార్చుకోనియకుండా తన బెడ్ రూమ్ వద్దకు వెళ్లి మరీ అరెస్ట్ చేయడం అవమానకరమైన చర్యగా బండి సంజయ్ అభివర్ణించారు. భారతీయ సినిమాకు ప్రపంచ గుర్తింపు తీసుకొచ్చిన అల్లు అర్జున్‌కు గౌరవం ఇవ్వాలన్నారు. సినిమా థియేటర్ వద్ద తొక్కిసలాట జరగడం.. అందులో ఓ మహిళ మరణించటం నిజంగా దురదృష్టకరమన్న బండి సంజయ్.. థియేటర్ వద్ద జనాలను కంట్రోల్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.

## అల్లు అర్జున్ అరెస్ట్ రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతారాహిత్యం.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి..!

ప్రముఖ సినీనటుడు అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు సంబంధిత అధికారులకు ముందుగానే సమాచారం ఇచ్చినప్పటికీ అరెస్టు చేయడం ఉద్దేశపూర్వకమేనని అర్థమవుతోందని ఎక్స్ (మాజీ ట్విట్టర్) వేదికగా శుక్రవారం వ్యాఖ్యానించారు. కార్యక్రమ వేదిక వద్ద భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులదని గుర్తు చేశారు.కానీ అది చేయకుండా వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం సరికాదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో సినీ నటులను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేస్తున్నారనేది మరోసారి నిరూపితమైందని అన్నారు. అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడంలో పాలకుల అధికార దుర్వినియోగాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు.

## అరెస్ట్.. బెయిల్

మధ్యాహ్నం ఒంటి గంటకు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో హాజరు పరచడంతోపాటు రిమాండ్ రిపోర్ట్ రెడీ చేశారు. ఆ తర్వాత.. అక్కడి నుంచి ఆయన్ను వైద్య పరీక్షల నిమిత్తం సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ అల్లు అర్జున్‌కు వైద్యులు పరీక్షలు పూర్తి చేశారు. మధ్యాహ్నం 3 గంటలకు గాంధీ ఆస్పత్రి నుంచి నాంపల్లి కోర్టుకు తరలించారు. ఆ తర్వాత.. అల్లు అర్జున్‌ను న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు పోలీసులు. సరిగ్గా 4 గంటలకు నాంపల్లి కోర్టులో విచారణ చేపట్టారు. ఇరు వాదనలు విన్న న్యాయస్థానం అల్లు అర్జున్ కు 14 రోజులు రిమాండ్ విధించింది. దాంతో అల్లు అర్జున్ చంచల్‌గూడ జైలుకు తరలించారు పోలీసులు. ఇక బెయిల్ కోరుతూ హైకోర్టులో క్వాష్ పిటీషన్ వేశారు అల్లు అర్జున్. దాని పై కూడా హైకోర్టులో విచారణ జరిగింది. తనపై నమోదైన కేసు కొట్టేయాలంటూ అల్లు అర్జున్ వేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు కొనసాగాయి. తొక్కిసలాట ఘటనలో తన క్లైంట్‌కు ఎలాంటి సంబంధం లేదని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదించారు. బెనిఫిట్ షోలకు సంబంధించిన సమాచారాన్ని ముందుగానే ఇచ్చామని తెలిపారు. దీంతో అక్నాలెడ్జ్‌మెంట్ తీసుకున్నారా..? అని కోర్టు ప్రశ్నించింది. బందోబస్తు కోసం డిసెంబర్ 2నే లేఖ రాసినట్లు అడ్వొకేట్ తెలిపారు. ఈమేరకు చిక్కడపల్లి ఏసీపీ సంతకం చేసిన కాపీని బన్ని తరఫు న్యాయవాది కోర్టుకు అందజేశారు. మరోవైపు ఈ కేసులో ఇప్పటిదాకా ఏడుగురిని అరెస్ట్ చేశామని, అల్లు అర్జున్‌ను కూడా రిమాండ్ చేశామని విచారణ సందర్భంగా జీపీ కోర్టుకు తెలిపారు. అల్లు అర్జున్‌కు క్వాష్ కానీ, బెయిల్ కానీ ఇవ్వొద్దని జీపీ వాదనలు వినిపించారు. అరెస్ట్ తర్వాత్ క్వాష్ ఎలా చేస్తారని ప్రశ్నించారు. దీనిపై కౌంటర్ దాఖలు చేస్తామని చెప్పారు. హీరో, హీరోయిన్లను థియేటర్‌కు పిలవొద్దని యాజమాన్యానికి పోలీసులు లేఖ రాసినట్లు కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. విచారణను సోమవారానికి వాయిదా వేయాలని కోరారు. కాగా చివరి నిమిషంలో అల్లు అర్జున్ కు హైకోర్టు బెయిలు మంజూరు చేసింది. వెంటనే అల్లు అర్జున్ ను విడుదల చేయాలి అని ఆదేశించింది. కాగా అల్లు అర్జున్‌కి మద్దతుగా ట్వీట్లు వెల్లువెత్తుతున్నాయి. సినీ సెలబ్రెటీలతో పాటూ రాజకీయనాయకులు కూడా అల్లు అర్జున్ కు మద్దతు తెలుపుతున్నారు.

## స్టార్ల కోసం ప్రత్యేకంగా ఏముండదు

దాంతో జనం పెద్ద ఎత్తున ఎగబడ్డారు కంట్రోల్ కాలేదు. అందుకే అల్లు అర్జున్ ను ఈ కేసులో ఏ11గా పోలీసులు పెట్టారు. అక్కడ మహిళ ప్రాణం పోయింది ఎవరు బాధ్యులు..?" అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు."నాకు చిన్నప్పటినుంచి అల్లు అర్జున్ తెలుసు, అతనికి నేను తెలుసు. అల్లు అర్జున్ మామ చిరంజీవి కాంగ్రెస్ నేత. అల్లు అర్జున్ కు పిల్లనిచ్చిన మామ చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ నేత .. నాకు బంధువు. అల్లు అర్జున్ భార్య మాకు బంధువు. హెూం శాఖ నా వద్ద ఉంది. ఈ కేసుకు సంబంధించినటువంటి రిపోర్ట్ నాకు తెలుసు. చనిపోయిన మహిళ కొడుకు ఇంకా కోమాలో ఉన్నాడు" అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అతనేమైనా భారత్, పాకిస్థాన్ సరిహద్దుల్లో పోరాడి ఇండియాను గెలిపించి వచ్చాడా?.. సినిమా చేశాడు.. డబ్బులు సంపాదించాడు? ఘాటుగా స్పందించారు. "నా ఫేవరెట్ హీరో కృష్ణ.. ఆయన ఇప్పుడు లేరు. ఇప్పుడు నేనే స్టార్ను. నాకూ ఫాన్స్ ఉంటారు" అంటూ కామెంట్స్ చేశారు.

## కేటీఆర్ అరెస్ట్ తప్పదా

విదేశీ సంస్థలకు నిధులు మళ్లింపులు జరిగాయి. ఫార్ములా ఈ రేసింగ్‌లో అడ్డగోలుగా వ్యవహారం జరిగిందని రేవంత్ సర్కార్ గుర్తించింది. దీంతో ఫార్ములా ఈ రేసింగ్ వ్యవహారంపై దర్యాప్తు ఏసీబీకి ప్రభుత్వం ఫిర్యాదు చేసింది. 2023లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ రేసింగ్ నిర్వహించింది. అందుకోసం విదేశీ సంస్థతో ఒప్పందం కేసీఆర్ సర్కార్ కుదుర్చుకుంది. ట్యాంక్ బండ్ చుట్టూ మూడు కిలోమీటర్ల మేర ట్రాక్ నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా నిబంధనలు పాటించ లేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించింది. ఆర్థిక శాఖ అనుమతులు లేకుండానే ఎమ్ఏయూడీ నుంచి రూ.55 కోట్లు విదేశీ సంస్థలకు చెల్లింపులు జరిగాయి.
ప్రభుత్వం మారిన తర్వాత ఫార్ములా ఈ నిర్వహించడం లేదని విదేశీ సంస్థలు ప్రకటించాయి. దీంతో అంతర్గత దర్యాప్తుకు ప్రభుత్వం ఆదేశించింది. దీంతో దర్యాప్తుతో ఈ రేసింగ్ అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. గత అధికారుల నుంచి ప్రభుత్వం వివరణ కోరింది. ఈ విచారణలో కేటీఆర్ సూచనలతోనే చెల్లింపులు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ క్రమంలో కేటీఆర్‌ను విచారించేందుకు అనుమతి ఇవ్వాలంటూ సీఎస్ శాంతికుమారికి ఏసీబీ లేఖ రాసింది. కేటీఆర్ విచారణకు అనుమతి ఇవ్వాలంటూ రెండు నెలల క్రితం గవర్నర్‌కు జిష్ణు దేవ్ వర్మకు సీఎస్ లేఖ రాశారు. న్యాయ నిపుణులతో చర్చల అనంతరం కేటీఆర్ విచారణకు గవర్నర్ ఆమోదం తెలిపారు.

## మోహన్ బాబుకు షాక్..

సెక్షన్ కింద కేసు నమోదయ్యింది. అనంతరం లీగల్ ఒపీనియన్ తీసుకున్న పహాడీ షరీఫ్ పోలీసులు గురువారం నాడు 109 సెక్షన్ కింద హత్యాయత్నం కేసు కూడా నమోదు చేశారు.అయితే ఈ కేసుకు సంబంధించి హైకోర్ట్‌లో మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేసిన విషయం తెలిసిందే. పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా ఆదేశాలు ఇవ్వాలని ఈ పిటిషన్‌లో పేర్కొన్నాడు. కాగా.. ఈ పిటిషన్‌ను నేడు విచారించిన ధర్మాసనం పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా, అరెస్టు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలన్న మోహన్ బాబు అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. అలాగే ఈ పిటిషన్‌కు సంబంధించి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

## దక్షిణ కోస్తా, రాయలసీమల్లో
# తేలికపాటి వర్షాలు

**విశాఖపట్నం** గల్ఫ్ ఆఫ్ మన్నార్ పరిసర ప్రాంతాలపై కేంద్రీకృతమై ఉన్న తీవ్ర అల్పపీడనానికి అనుబంధంగా మధ్య ట్రోపోఆవరణం వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించింది. తీవ్ర అల్పపీడనము పశ్చిమ-వాయువ్య దిశగా దక్షిణ తమిళనాడు వైపు కదులుతూ వచ్చే 12 గంటల్లో క్రమంగా బలహీనపడే అవకాశం వుంది. దక్షిణ కోస్తా, రాయలసీమలలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం వుంది. ఉత్తర కోస్తా, యానాంలలో వాతావరణం పొడిగా ఉండే అవకాశం వుంది.

# పులివెందులలో ఉద్రిక్తత

**కడప** కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలోని వేములలో ఉద్రిక్తత నెలకొంది. వేముల తహసీల్దార్ కార్యాలయం వద్ద వైసీపీ, టీడీపీ నేతల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. సాగునీటి సంఘాల ఎన్నికల విషయంపై మాట్లాడేందుకు తాహసీల్దార్ కార్యాలయంలోకి వెళ్లేందుకు కడప ఎంపీ అవినాష్ రెడ్డి ప్రయత్నించారు. దీంతో పోలీసులు ఆయనను అడ్డగించారు. అవినాష్ను పులివెందులకు తరలించేందుకు ప్రయత్నిస్తున్నారు.

## ఆరెంజ్ ట్రావెల్స్ కు
# రూ4,43,000/- జరిమానా...




**డోన్** ఆరుణాచల్ రాష్ట్రనికి చెందిన ఆరెంజ్ ట్రావెల్స్ కు యం వి ఐ క్రాంతికుమార్ 4,43,000/-రూపాయలు భారీ జరిమానా విధించారు,స్థానిక డోన్ బై పాస్ హై వే లో శుక్రవారం తెల్లవారుజామున రెండు గంటలనుండి మాక్స్ 4 హోటల్ వద్ద నిర్వహించిన సాధారణ తనిఖీలలో భాగంగా అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆరెంజ్ ట్రావెల్స్ కు సంబంధించిన ఏ ఆర్ 01జి4158 నెంబర్ గల బస్ లో 35 మంది ప్రయాణీకులతో ఖమ్మం నుండి బెంగళూరు వెళ్తుండగా ఆపి తనికి చేయడం జరిగినది, రాష్ట్రానికి కట్టవలసిన రోడ్ టాక్స్ కట్టకుండా తిరుగుతున్నట్టు గుర్తించి 4,43,000/-(నాలుగు లక్షల నలభై మూడువేల రూపాయల జరిమానా విధించి డోన్ ఆర్టీసీ డిపో కు తరలించడం జరిగినది,ప్రయాణీకులకు ఇబ్బంది కలగకుండా బెంగళూరు వెళు న్న ఇతర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులలో తరలించడం జరిగినది, వీటితోపాటు పర్మిట్ లు లేని వాహనాలు మరియు ఓవర్లోడ్ తో వెళుతున్న వాహనాలకు రూ 82000/- ఎనబయి రెండువేల రూపాయల జరిమానా విధించారు.

## రామచంద్రపురంలో కధం తొక్కిన కలం యోధులు

**రామచంద్రాపురం** టి వి -9 ప్రతినిధి రంజిత్ పై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేసి గాయపర్చడాన్ని నిరసిస్తూ ఆర్డీ ఓ కార్యాలయం దగ్గర జర్నలిస్టులు నిరసనకు దిగారు. జర్నలిస్టుల సంఘాలు ప్రతినిధులు, ప్రజాసంఘాలు నాయకులు తో కలిసి ఆందోళన నిర్వహించారు. జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి. మీడియా పై ప్రాజాస్వామ్యం పై దాడి. మోహన్ బాబు కు ఇచ్చిన డాక్టరేట్ ను రద్దు చేయాలి. జర్నలిస్టుల ఐక్యత వర్ధిలాలి అంటూ నినాదాలు చేసారు.తరువాత ఆర్డీ ఓ డి. అఖిలకు డిమాండ్ల తో కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రా నిక్ ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అవసరానికి వైకాపాను
# వాడుకున్న అవంతి శ్రీనివాస్

**విశాఖపట్నం** మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ తన అవసరానికి పార్టీని వాడుకొని అవసరం తీరాక పార్టీ నుండి వెళ్లిపోయాడని మాజీ మంత్రి, విశాఖ జిల్లా వైసీపీ అధ్య క్షుడు గుడివాడ అమర్నాథ్ అన్నా రు. అవంతి శ్రీనివాస్ పార్టీ నుండి వెళ్లిపోవడం వల్ల వచ్చిన నష్టం లేదు అలాగే లాభం కూడా లేదని విమర్శించారు. రైతులు పడుతున్న ఇబ్బందులపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు నేడు రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి నాయకులు జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగానే విశాఖ నగరంలోని మాజీ మంత్రి, జిల్లా వైసీపీ అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ ఆధ్వర్యంలో జిల్లా పరి షత్ జంక్షన్ నుండి కలెక్టర్ కార్యా లయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం జిల్లా అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంత రం మాజీ మంత్రి గుడివాడ అమ ర్నాథ్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుగా చెప్పినట్టే ప్రభుత్వానికి ఆరు నెలల సమయం ఇచ్చి ఇప్పుడు ప్రజా సమస్యలపై పోరాడేందుకు సిద్ధమైందన్నారు.

కూటమి ప్రభుత్వం ఈ ఆరు నెలలు రెడ్బుక్ రాజ్యాంగం అమలు చేయ డం తప్ప మరి ఒక కార్యక్రమం చేయలేదని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పాటుకు ముందు ఆరు హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డక్ అవుట్ అయిందని ఎద్దేవా చేశారు. నేడు విశాఖలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జిల్లా నేతలు పాల్గొన్నా రు. అయితే కార్యక్రమంలో పాల్గొన్న నేతలతో పాటు కార్యకర్తలు కూడా కలెక్టరేట్లోకి చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించడంతో కార్యాలయం బయట పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్యకు గాయమైంది....

## తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో చొప్పదండి ఎక్స్ లెంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్

**- చొప్పదండి మండల కో ఆర్డినేటర్ భక్తు విజయ్ కుమార్**



**చొప్పదండి** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రంలో అధ్యయన కేంద్రం ఎక్స్ లెంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో స్పెషల్ అడ్మిషన్స్ డ్రైవ్ జరుగుతున్నాయని ఓ ప్రకటనలో చొప్పదండి మండల కో ఆర్డినేటర్ భక్తు విజయ్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ ఒకే సంవత్సరంలో చొప్పదండి మండల కేంద్రంలోని ఎక్స్ లెంట్ హై స్కూల్ లో ఓపెన్ టెన్త్,ఓపెన్ ఇంటర్ అడ్మిషన్స్ జరుగుతున్నాయని తెలిపారు. పదవ తరగతి,ఇంటర్ చదవలేకపోయామని బాధపడుతున్న వారికీ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ ప్రవేశల కోసం 11-12-2024 వరకు జరుగుచున్నాయని తెలిపారు.ఈ సర్టిఫికెట్ పై చదువులకు, ప్రమోషన్స్ కి అర్హులు. చదువుకునే వారికీ సువర్ణ అవకాశం కల్పించబడిందని తెలిపారు.ూూఅ కి 1.ఫోటో, ఆధార్ కార్డు, ుఅ ఒరిజినల్, క్యాస్ట్, సెల్ నంబర్, 2.ఇంటర్ కి ఫోటో, ఆధార్, ూూఅ మెమో, క్యాస్ట్, సెల్ నెంబర్ కావాలని తెలిపారు.పూర్తి సమాచారం కోసం ఎక్స్ లెంట్ హై స్కూల్ 9848947288 ,9652608597 నంబర్ లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ భక్తు విజయ్ కుమార్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారని తెలిపారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల
# విద్యార్థులకు అన్నదానం



మంథని మంథని పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శు క్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణానికి చెందిన స్వర్గీయ గట్ల చంద్రయ్య స్మారకార్థం అమెరికాలో టెక్సాస్ లో నివాసం ఉంటున్న అతని మనుమరాలు కొత్తూరు నవ్య -విష్ణువర్ధన్ కళాశాల విద్యార్థులకు అన్నదానం చేశారు.

ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకి తాత పేరు మీద ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థినులు బాగా చదువుకుని ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, కుటుంబ సభ్యులు గోదావరిఖని టూ టౌన్ ఏఎస్ఐ గట్ల శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు పెండ్యాల రామ్ కుమార్, గట్ల శ్రీకాంత్ అధ్యాపకులు శ్రీధర్ రావు,ఝాన్సి, తిరుపతి ,తిరుమల్, శశాంక్, నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి, శ్రీదేవి, కొమురయ్య, మానస, దీప రాణి, వనిత కుమారి, సిబ్బంది బియ్యా బాని, రాజన్న, సుజాత ,అనసూర్య, ప్రభాకర్ పాల్గోన్నారు.

## సెక్రటేరియట్ చర్చిలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు



**హైదరాబాద్** సచివాలయంలో క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రామనికి ముఖ్య అతిథిగా రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హ జరయ్యారు. బ్రదర్ అనిల్ ,క్రిస్టియన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ,క్రిస్టియన్ ప్రతినిధులు పాల్గోన్నారు. బ్రదర్ అనిల్ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఆశీర్వచనం ఇస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేసారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అందరికీ గ్రాండ్ క్రిస్మస్ శుభాకాంక్షలు. సెక్రటేరియట్ లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటున్న అందరికీ శుభాకాంక్షలు. లోక కల్యాణం కోసం అందరూ కూడా సుఖంగా ఉండలని ఏసు ప్రభువు కీర్తనలు ప్రవచనలు ఆలోచనలతో ముందుకు పోవాలి. త్యాగానికి మారుపేరుగా సమాజంలో క్షమాగుణం గుణం ఉండాలి అందరికీ మారుపేరుగా ఏసు ప్రభువు. సంవత్సరానికి ఒకసారి ప్రపంచ వ్యాప్తంగా జరిగే పండగ క్రిస్మస్. అందరూ బాగుండాలని ఆకాంక్ష సమాజంలో సమస్యలు పరిష్కారం చేయిస్కోవడమే కాదు సెక్రటేరియట్ ఉద్యోగులుగా పెద ప్రజల సమస్యలు పరిష్కారం కావాలి ప్రభుత్వ ముందుకు పోతుందని అన్నారు. ప్రార్థన మందిరాల దేవాలయాలు వాళ్ళ భావాలకు స్వేచ్ఛగా అందరినీ సమానంగా చూసుకునే సెక్యులర్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. అందరూ బాగుండాలని కోరుకునే ఏసు ప్రభువు కీర్తనలు జరగాలి. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తైన సందర్భంగా ప్రజా పాలన ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. రైతులు పాడి పంటలతో ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ..

## అల్లు అర్జున్ అరెస్ట్ను ఖండించిన కేఏ పాల్

**హైదరాబాద్** నటుడు అల్లు అర్జున్ ను పోలీసులు అరెస్టు చేయడాన్ని ప్రజాశాంతి పార్టీ అధినేత కే ఏ పాల్ ఖండించారు. చంద్రబాబు నాయుడు కందుకూరు వెళ్ళినపుడు తొక్కిసలాటలో 8 మంది, గుంటూరులో ముగ్గురు, పుష్కరాల్లో 23 మంది చనిపోయారు. మరి చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేశారా? రాజకీయ నాయకులకు ఒక న్యాయం.. నటులకు, సామాన్య ప్రజలకు ఒక న్యాయమా అని అయన ప్రశ్నించారు.

## కుమారుడి ఆత్మహత్యకు కారణమైన
# వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలి

**- మున్నూరు కాపులకు కులధృవీకరణ పత్రాలు జారీ చేయాలి**

**- 51వ రోజు మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్ లో ప్రజల విన్నపాలు**

**- సమస్యలు పరిష్కరిస్తానని మంత్రి హామీ**

**ఉండవల్లి :** పెన్షన్ మంజూరు చేయాలని, ఉద్యోగ, ఉపాధి అవకాశం కల్పించాలని, వైద్య సాయం అందించాలని, కబ్జాదారుల నుంచి తమ భూములను కాపాడాలంటూ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను కలిసి ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఉండవల్లిలోని నివాసంలో 51వ రోజు మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్ కు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. మంత్రి లోకేష్ ను స్వయంగా కలిసి తమ సమస్యలు విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి.. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

## రాజకీయాలకు అతీతంగా
# ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

**ఖమ్మం** అసెంబ్లీ పరిధిలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందే విధంగా అధికారులు, మంత్రి చర్యలు తీసుకోవాలి అని సి పి ఎం పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం అర్బన్ సి పి ఎం పార్టీ మండల కమిటీ సమావేశం సుందరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీ ఆర్ స్ పరిపాలన కాలంలో నిజాయితీగా ఇండ్లు స్థలాలు లేని వారికి న్యాయం జరగలేదు అని, ఇప్పుడు కొత్త కాంగ్రెస్ ప్రభుత్వంలో అయినా అర్హులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారికి న్యాయం చేయాలని కోరారు.

గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లు పేరుతో 10 సంవత్సరాలు కాలయాపన చేశారని, ఖమ్మం అసెంబ్లీ పరిధిలో 15 వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చి చివరికి 3 వేల ఇళ్లు ఇవ్వలేదు అని ఆరోపించారు. ఇప్పుడు ఖమ్మం పరిదిలో 20 వేల మంది ఇండ్లు స్థలాలు లేని వారు వున్నారు అని, సర్వే చేస్తే ఈ సంఖ్య మరింత పెరుగుతుంది అని తెలిపారు. రఘునాథ్ పాలెం లో ఇండ్లు స్థలాలు ఇస్తామని చెప్పి చివరికి ఆ స్థలాలు కోర్టు పరిధిలో వున్నాయి అని చెప్పి అధికారులు చేతులు దులుపుకున్నారు అని విమర్శించారు. ఇప్పుడు వెంటనే ఇంటి స్థలాలు లేని వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఐదు లక్షల పథకం పకడ్బందీగా సర్వే నిర్వహించి అర్హులకు న్యాయం చేయాలని, రాజకీయాలకు అతీతంగా పేదలకు ఈ పథకం వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమాజంలో జిల్లా నాయకులు ూఐ మీరా సాహిబ్, మండల కార్యదర్శి బి ఉపేంద్ర, నాయకులు గోవిందా, నాగేశ్వరరావు, మధు, శ్రీనివాసురావు తదితరులు పాల్గొన్నారు

## తాండూరు గిరిజన హాస్టల్ విద్యార్థిని
# నిమ్స్ కు తరలింపు

**వికారాబాద్** తాండూర్ గిరిజన సంక్షేమ హాస్టల్ లో అస్వస్థత గురైన విద్యార్థి లీలావతి పరిస్థితి విషమంగా వుండడంతో మెరుగైనా చికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అధికారులు గుట్టు చప్పుడు కాకుండా తరలించడం బయటపడింది. ఎమ్మెల్సీ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి శుక్రవారం హాస్టల్ ను పరిశీలించారు. లీలావతి విద్యార్థి ఆరోగ్యం పై అరా తీసారు.

# ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలి



**కమాన్ పూర్** ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా ఆర్జీ-3 ఏరియాలోని ఓ.సి-1 ఉపరితలగని సైట్ ఆఫీస్ నందు శుక్రవారం నిర్వహించిన కార్యక్రమాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి, భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, కావున ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వరకు వ్యయాన్ని తగ్గించుకోవాలని కోరారు. అంతే కాకుండా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, అంకిత భావంతో పని చేయాలని అన్నారు. భద్రత పట్ల అశ్రద్ధ వహించకుండా అధికారులు, సూపర్వైజర్లు సంబంధిత ఉద్యోగులకు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు రూపొందించే ప్రణాళికలకు అనుగుణంగా పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా చూడటం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ సమావేశంలో భాగంగా సింగరేణి సాధిస్తున్నటువంటి ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేసినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, డి.టి.రావు, జి.వెంకటస్వామి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటుజియం జి.రఘుపతి, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ఐఈ డిజిఎం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, మేనేజర్ ఉదయ్ హరిజన్, డివైపియం వి.సునీల్ ప్రసాద్, సంక్షేమ అధికారి సాయి కృష్ణ, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

**విజయవాడ :** ఐశ్వర్య ఆరోగ్య ఆనందాంధ్ర ప్రదేశ్ వెల్దీ హెల్దీ హ్యాపీ సాకారమే లక్ష్యంగా స్వర్ణాంధ్ర ఏ 2047' విజన్ డాక్యుమెంట్ స్వర్ణాంధ్రప్రదేశ్, ను ఏపీ సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. విజయవాడ లోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్, మంత్రులు పాల్గొన్నారు. పది సూత్రాలు. ఒక విజన్ పేరిట డాక్యుమెంట్ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు.

## చంచల్గూడ జైలు వద్ద భారీ బందోబస్తు

**హైదరాబాద్** హీరో అల్లు అర్జున్ను వైద్య పరీక్ష లు పూర్తయిన సందర్భంగా ఆయ నను నాంపల్లి కోర్టుకు పోలీసులు తరలించారు.నాంపల్లి కోర్టులో హాజరు పరిచిన అనంతరం న్యాయమూర్తి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉండనున్నాయి. ఈక్రమంలో చంచల్గూడ జైలు వద్ద భారీగా పోలీసులు బందోబస్తును చేపట్టారు.

## చంద్రబాబుకు ఒక న్యాయం..బన్నీకి ఒక న్యాయమా

**హైదరాబాద్** సినీ నటుడు అల్లు అర్జున్ ను హైదరాబాద్ చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆయన్ను కోర్టులో ప్రవేశ పెట్టేందుకు ఏర్పాట్లు చేస్తు?న్నారు. పుష్పా-2 మూవీ రిలీజ్ సందర్భంగా ఆర్టీసీ క్రాస్ సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట జరిగి మహిళ మృతి చెందింది. ఈ కేసుకు సంబంధించిన పోలీసులు అల్లు అర్జున్ ను అరెస్ట్ చేశారు.దీంతో అల్లు అర్జున్ అరెస్ట్ను సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు ఖండిస్తున్నారు. ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సైతం ఖండించారు. అయితే పుష్కరాల సమయంలో ఏపీలో జరిగిన ఘటనలు, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు మీటింగ్లో జరిగిన తొక్కలాటను గుర్తు చేస్తూ పోలీసులపై ప్రశ్నలు సంధించారు. చంద్రబాబు నాయుడు కందుకూరు వెళ్ళినపుడు తొక్కిసలాటలో 8 మంది, గుంటూరులో ముగ్గురు, పుష్కరాల్లో 23 మంది చనిపోయారని గుర్తు చేశారు. మరి చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేశారా? అని ప్రశ్నించారు. రాజకీయ నాయకులకు ఒక న్యాయం.. నటులకు, సామాన్య ప్రజలకు ఒక న్యాయమా? అని కేఏ పాల్ నిలదీశారు.

# 55వ రక్షణ పక్షోత్సవాలు వేడుకలు.



**గోదావరిఖని:** సింగరేణి సంస్థ.. ఆర్ జీవన్ ఏరియా జీడికే 11 ఇంక్లైన్ లో 55వ రక్షణ పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు అధికారులు.గని ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి.. ముఖ్య అతిథులుగా .. జిఎం సేఫ్టీ చింతల శ్రీనివాస్.. జిఎం హెచ్ ఆర్ డి హబీబ్ హుస్సేన్.. ఆర్జీ వన్ జీఎం .. లలిత్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై.. మాట్లాడుతూ... సింగరేణి వ్యాప్తంగా ఈనెల 9వ తేదీ నుండి రక్షణ పక్షోత్సవాలను నిర్వహిస్తూ వస్తుందని సంస్థలో ప్రతి కార్మికుడు రక్షణతో కూడిన నియమాలను విధి విధానాలను పాటిస్తూ... ఉత్పత్తికై పాటుపడితేనే సంస్థకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. పనిలో చేసే చిన్న పొరపాటు వల్ల పెద్ద ప్రమాదాలకు దారి తీసే అవకాశం లేకపోలేదని . అధికారుల సూచనలను తూచా తప్పకుండా పాటిస్తూ .. నిర్దేశిత ఉత్పత్తికై నిరంతరం పాటుపడాలని సందర్భంగా కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం గని ఏజెంట్ శ్రీనివాస్ చేతుల మీదుగా అధికారులందరికీ ఫస్ట్ ఎయిడ్ కిట్లను బహుమతిగా ప్రధానం చేశారు ఎక్ట్రా.(మాటలు).. అనంతరం గని కార్మికులకు నిర్వహించిన వివిధ పోటీలలో అత్యుత్తమంగా రాణించిన కార్మికులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అనంతరంరక్షణ పక్షోత్సవాలలో భాగంగా ప్రథమ చికిత్స పై కార్మికులు ప్రదర్శించిన లఘు నాటిక అందరిని ఆలోచింపజేసింది....( ఎక్ట్రా క్లిప్పింగ్..)..ఇంకా ఈ కార్యక్రమంలో గని ఏజెంట్ చిలుక శ్రీనివాస్ మేనేజర్ మల్లేష్ సేఫ్టీ ఆఫీసర్ మహేష్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ గుర్తింపు సంఘం నాయకులుఏఐటీయూసీ ఆర్ జి వన్ ఏరియా బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం ఫిట్ సెక్రెటరీ నాయిని శంకర్ తనకి బృందం సభ్యులతో పాటు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎయిర్ పోర్టులలో కాఫీ, సమోసా ఏటీఎంలు

**ముంబై** విమాన ప్రయాణీకులకు మోడీ సర్కార్ భారీ కానుక ఇవ్వనుంది. ఎయిర్‌పోర్టులో విమాన ప్రయాణికులకు తక్కువ ధరకే ఆహారం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయనుంది. ప్రయాణికుల బడ్జెట్‌కు తగ్గట్టుగా స్నాక్స్, టీ, కాఫీ, నీరు విమానాశ్రయంలో అందుబాటులో ఉంటాయి. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వర్గాల నుండి అందిన సమాచారం ప్రకారం.. విమానాశ్రయంలో 'కియోస్క్'లను ప్రారంభించేందుకు మోదీ ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఇప్పుడు ప్రయాణికులు దేశంలోని విమానాశ్రయాల్లో టీ, సమోసా, అల్పాహారం, ఇతర ఆహార పదార్థాలను తక్కువ ధరలకు పొందగలుగుతారు. విమానాశ్రయాలలో ఆహారం, పానీయాల ధరలు సాధారణంగా చాలా ఎక్కువగా ఉంటాయి.. అయితే ప్రభుత్వం ఇప్పుడు దానిని అందుబాటులోకి తీసుకురావడానికి కొత్త పథకాన్ని రూపొందించింది. ఈ పథకం కింద ప్రయాణీకులకు 60-70 శాతం తక్కువ ధరలకు ఆహారం, పానీయాలు లభిస్తాయి. దీని లక్ష్యం ప్రయాణీకులకు ఖరీదైన ఆహారం నుండి ఉపశమనం కలిగించడమని ప్రభుత్వ ప్రతినిధులు చెబుతున్నారు.ఎకానమీ జోన్ పరిధిలోని విమానాశ్రయాలలో తక్కువ రేట్లకు టీ, నీరు, అల్పాహారం, సమోసా, ఇతర ఆహార పదార్థాలను పొందుతారు. ఉదాహరణకు, ప్రస్తుతం విమానాశ్రయాల్లో టీ ధర రూ.125 నుంచి రూ.200 వరకు ఉండగా, ఎకానమీ జోన్‌లో అదే టీ రూ.50 నుంచి 60కి మాత్రమే అందుబాటులో ఉంటుంది. అదేవిధంగా సమోసాలు, బిస్కెట్లు, ఇతర చిరుతిళ్లు కూడా 60-70 శాతం తక్కువ ధరకే లభిస్తాయి.ఈ పథకం కింద విమానాశ్రయంలో కౌంటర్ సిస్టమ్ ఉంటుంది. ఇక్కడ ప్రయాణికులు తమకు ఇష్టమైన వస్తువులను స్వయంగా ఎంచుకోవచ్చు. అయితే, విమానాశ్రయంలో సీటింగ్ ఏర్పాటు ఉండదు, అంటే ప్రయాణీకులు ఇక్కడ నుండి కొనుగోలు చేసిన వస్తువులను ప్యాక్ చేసి "ఆన్ ది గో" తీసుకోవచ్చు. దీనర్థం ప్రయాణీకులు త్వరగా ఆహారాన్ని పట్టుకుని, ఆపై వారి ప్రయాణాన్ని కొనసాగించవచ్చు. ఎయిర్‌పోర్ట్ క్యాటరింగ్ ఖరీదైన ఖర్చులను తగ్గించడం, ప్రయాణీకులకు డబ్బులను ఆదా చేయడం లక్ష్యంగా ఈ ఏర్పాటు చేయబడింది. విమానాశ్రయంలో ఆహారం చాలా ఖరీదైనదని.. ఇది తమ జేబులకు భారంగా ఉందని చాలా మంది ప్రయాణికులు వాపోతున్నారు.విమానాశ్రయాల్లో ఎకానమీ జోన్‌లను ముందుగా కొత్తగా నిర్మించే విమానాశ్రయాల్లో ప్రారంభించనున్నారు. ఈ ఎయిర్‌పోర్ట్‌లు ఈ రకమైన కౌంటర్ సిస్టమ్‌కు తగినంత స్థలం ఉండే విధంగా రూపొందించబడతాయి. దీని తరువాత, పాత విమానాశ్రయాలలో కూడా ఎకానమీ జోన్‌లకు అనువైన స్థలాలను గుర్తించి, దానిని అమలు చేస్తారు. ఈ పథకం ముందుగా అధిక సంఖ్యలో ప్రయాణికులు ఉన్న పెద్ద విమానాశ్రయాలలో అమలు చేయబడుతుంది. తరువాత, చిన్న మరియు మధ్యస్థ విమానాశ్రయాలలో కూడా ఎకానమీ జోన్లు ఏర్పాటు చేయబడతాయి. చిన్న విమానాశ్రయాలలో 6-8 దుకాణాలు, ప్రతి గంటకు కనీసం 200 మంది ప్రయాణీకులకు సేవలందించే సామర్థ్యం ఉండేలా ప్రణాళిక చేయబడింది.ప్రస్తుతం విమానాశ్రయాలలో చాలా ఆహార పదార్థాలు చాలా ఖరీదైనవి. ఉదాహరణకు, బయట రూ. 10కి లభించే సాధారణ సమోసా విమానాశ్రయంలో రూ. 100 వరకు ఉంటుంది. ఇతర స్నాక్స్, పానీయాల విషయంలో కూడా ఇదే పరిస్థితి. దీంతో ఎయిర్‌పోర్టులో సామాన్యులు భోజనాలు, పానీయాలు ఆస్వాదించలేకపోతున్నారు. కానీ ఎకానమీ జోన్‌ను ప్రవేశపెట్టడంతో ప్రయాణికులు ఇప్పుడు ఈ వస్తువులను చాలా తక్కువ ధరలకు పొందుతారు.ప్రయాణీకుల అనుభవాన్ని మెరుగుపరచడం, వారికి సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ చొరవ తీసుకోబడింది. విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు పలు దఫాలుగా సమావేశాల అనంతరం ఈ ప్రణాళికకు సంబంధించిన పనులను ప్రారంభించారు. దీని కింద, విమానాశ్రయాలలో ఆహారం ,పానీయాలు చౌకగా, అందుబాటులో ఉంటాయి, తద్వారా ఎక్కువ మంది ప్రజలు విమానాశ్రయంలో వారి ప్రయాణంలో హాయిగా తినవచ్చు త్రాగవచ్చు. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ), ఫుడ్ అవుట్‌లెట్‌లు, విమానాశ్రయానికి సేవలందిస్తున్న కొత్త ఏజెన్సీల సహకారంతో ఈ పథకం అమలు చేయబడుతుంది. ఈ పథకం ప్రధాన లక్ష్యం ప్రయాణికులకు తక్కువ ధరలకు తాజా ఆహారాన్ని అందించడం, తద్వారా వారి ప్రయాణంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చేయడం.ఈ పథకం అతి త్వరలో అమలులోకి రావచ్చు. ముందుగా కొత్త విమానాశ్రయాల్లో దీనిని పరీక్షించనున్నారు. దీని తరువాత, ఇతర పాత విమానాశ్రయాలలో కూడా ఎకానమీ జోన్ల కోసం స్థలం ఎంపిక చేయబడుతుంది. ఈ ప్రక్రియ తర్వాత, విమానాశ్రయంలో సరసమైన, సౌకర్యవంతమైన క్యాటరింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయబడుతుంది. ఎకానమీ జోన్‌ను ప్రవేశపెట్టడంతో, ప్రయాణీకులు ఇప్పుడు చౌకైన, నాణ్యమైన ఆహారం పొందుతారు. విమానాశ్రయాలలో ఖరీదైన ఆహార భారం నుండి బయటపడటం ద్వారా, ప్రయాణీకులు తమ ప్రయాణ అనుభవాన్ని మరింత ఆహ్లాదకరంగా మార్చుకోగలుగుతారు. ఈ పథకం ప్రయాణీకులకు ఉపశమనం కలిగించడమే కాకుండా విమానాశ్రయాల వ్యాపారంలో కొత్త మార్పును తీసుకురాగలదు.

# ఆర్పిలు వేతనాల కోసం పోరాడితే అరెస్టులా?

- మెప్మా ఆర్పిలను పోలీసులు అడ్డుకోవడం అప్రజాస్వామికం
- ఆర్పీలు లేకుంటే ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి చేరవు
- తక్షణమే ఆర్పీల వేతనాలు వారి ఖాతలో జమచేసి అరెస్టు చేసిన మహిళలను విడుదల చేయాలి.
- మద్దెల దినేష్ డిమాండ్.



**రామగుండం:** మెప్మా ఆర్పీలకు గత ఆరు నెలల నుండి వేతనాలు రాక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్న తరుణంలో చలో హైదరాబాద్ పిలుపులో భాగంగా మెప్మా కార్యాలయం ముట్టడికి బయలుదేరిన పెద్దపల్లి జిల్లా ఆర్పీలను కరీంనగర్ దగ్గర పోలీసులు అడ్డుకోవడం అప్రజాస్వామిక చర్య అని దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్పిఎస్) జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్ ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏం.ఏ. గౌస్ అర్పీ మహిళల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు.అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని, పోలీసులు మహిళలని చూడకుండా అడ్డుకోవడం అప్రజాస్వామికమని వారు అగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వాల పథకాలు ప్రవేశపెడితే అట్టి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అహర్నిశలు ఆర్పిలు కష్టపడుతూ అనేక కష్టనష్టాలు, ఆర్థిక ఇబ్బందులు పడుతూ ప్రతి పథకం ప్రజలకు చెందేలా, ప్రజలకు తెలిసేలా అహర్నిశలు కృషి చేసేది ఆర్పీలు మాత్రమేనని వారన్నారు.ఆర్పిలకు గత ఆరు నెలల నుండి వేతనాలు రాక అన్ని రకాలుగా కుటుంబ పోషణ భారంగా మారుతున్న తరుణంలో మా వేతనాలు మాకు ఇవ్వండి అని రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని మెప్మా కార్యాలయం ముట్టడిలో భాగంగా పెద్దపల్లి జిల్లా నుండి మెప్మా విభాగం ఆర్పిలు పెద్ద ఎత్తున హైద్రాబాద్ కు వెళుతున్న సందర్భంగా కరీంనగర్ దగ్గర టోల్గేట్ ప్రాంతంలో అక్రమంగా పోలీసులు అడ్డుకొని నానా రకాలుగా ఇబ్బందులు పెడుతూ సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రైవేట్ కమ్యూనిటీ హాల్లో ఉంచి కనీసం మంచినీటి సౌకర్యం, భోజనాలు కూడా ఏర్పాటు చేయకుండా అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గపు చర్య అని వారు ఆరోపించారు.అహర్నిశలు ఆర్పీలు కష్టపడుతూ పనిచేస్తున్నవారు కొంతమందికి అనారోగ్యాలు మరియు షుగర్లు, బీపీలు ఉన్నప్పటికీ కనీసం వారి వయసు రీత్య కూడా చూడకుండా అక్రమ అరెస్టులు చేసి ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని తక్షణమే ఆర్పీల ఖాతాలలో తమ పెండింగ్ వేతనాలు వేయాలని అరెస్టు చేసిన వారందరినీ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.ఆర్పీలు చేస్తున్న కష్టాన్ని చూసి ప్రభుత్వం స్పందించి వారికి వేతనాలు పెంచాల్సింది పోయి చేస్తున్న పనికి వేతనాలు ఇవ్వాలని ప్రశ్నించి పోరాడుతుంటే అక్రమంగా అరెస్టు చేస్తూ భయభ్రాంతులకు గురి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని వారు హెచ్చరించారు.ఆర్పీలు లేకుంటే ప్రభుత్వ పథకాలే లేవని ప్రజల్లోకి చేరయని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అర్పిలకు

# దండకారణ్యం లో 12 మంది మావోయిస్టులను కాల్చి చంపడం ప్రభుత్వాల హత్యలే

## సీపీ రెడ్డి పార్టీ కేంద్రకమిటీ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్, సీపీఐ( యం ఎల్)




**హైద్రాబాద్** :నారాయణపూర్, బీజాపూర్, జిల్లాల సరిహద్దు అబుజ్ మాడ్ లో 12 మంది ఆదివాసీ బిడ్డలను మావోయిస్టుల పేరుతో చేత్తి న్ గాడ్ ప్రభుత్వం కాల్చి చంపడాన్ని, సీపీఐ(యం ఎల్) చంద్ర పుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ తీవ్రంగా కందించింది.ఈ మేరకు సీపీ రెడ్డి పార్టీ కేంద్రకమిటీ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ ఒకప్రకతనాను విడుదల చేసారు.అమిత్ షా మధ్యబరత దేశంలో ఆదివాసీల నెత్తుటి ఏర్లు పరిస్తున్నాడని ఆరోపించారు.15 నా కేంద్ర హోం మంత్రి అమిత్ షా బస్తర్ పర్యటనకు ముందే ఈ బూటకపు ఎన్కౌంటర్ జరిపి నెత్తుటి ఏర్లతో స్వాగతం పలికారు, దీంతో దంతెవాడ, నారాయణపూర్, కొండగొవ్, బస్తర్ జిల్లాలో అర్ధ సైనికుల చేతిలో దండకారణ్యం లోని బిడ్డలు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కు మంటూ ఉన్నారన్నారు.డి ర్ జి, ఏస్ట్ ఎఫ్, సి ఆర్పీ ఎఫ్, సాయుధ బలగాలు అడివి ప్రాంతాన్ని చుట్టూ ముట్టే సాయా కాంగ్రెస్ హయాంలో మరణించిన మావోయిస్టుల సంఖ్య కంటే బీజేపీ ప్రభుత్వ హయంలో కేవలం ఒకే ఏడాదిలోనే 220 మంది మావోయిస్టులను పొట్టన పెట్టుకున్న బీజేపీ ప్రభుత్వం దండకారణ్యంలో ఉన్న అపారమైన అడివి సంపదను, అదని, అంబానీ, విదేశీ కార్పొరేట్ కంపెనీలకు ఇచ్చేందుకే, మానవ రహిత అడివి,అడివికి,ఆదివాసీలు అండగా ఉన్న మావోయిస్టులను చెంపేందుకే "ఆపరేషన్ కాగర్" పేరుతో బీజేపీ ప్రభుత్వం అడివి ఆదివాసీ బిడ్డలనే చంపుతుంది, ఈ బూటకపు ఎన్కౌంటర్ లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి ఈ చవులకు కారణమైన పోలీస్ వారిపై హత్య నేరం కింద కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు.ఆదివాసి బిడ్డ అయినా మంత్రి దనసరి సీతక్క మొన్న ములుగు ఏటూరు నాగారం, ఇ వల్ల, దండకారణ్యంలో 12 మంది ఆదివాసీ బిడ్డల చవులకు కారణమైన బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తన మంత్రి పదవికి రాజీనామా చేసి తన జాతి బిడ్డలను వందల సంఖ్యలో చంపుతున్న కేంద్ర ప్రభుత్వం బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని ప్రబాకర్ డిమాండ్ చెసారు.

# విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ ఒక చరిత్ర

**విజయవాడ :** విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ ఒక చరిత్ర సీఎం చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ విడుదల ఒక చరిత్ర అని సీఎం చంద్రబాబు అన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే తెలుగువారిని మొదటి స్థానంలో నిలబెట్టడానికి ఈ రోజు బీజం పడిందన్నారు. ప్రజల తలరాతలను భావితరాల భవిష్యత్తును ఈ డాక్యుమెంట్ మార్చబోతుందని పేర్కొన్నారు. 1999లోనే 2020 విజన్‌ను రూపొందించాలని గుర్తు చేశారు. 18 లక్షల కుటుంబాలు ఈ విజన్ గురించి తమ అభిప్రాయాలను ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి లోకేష్, చంద్రబాబు తెలియజేశారని పేర్కొన్నారు.

# మోసం చేసిన మంత్రిపై చీటింగ్ కేసు పెట్టాలి

- ముత్తారం వేదికగా ఇచ్చిన బెల్ట్‌షాప్‌ల మాట ఏమైంది
- ప్రెస్‌మీట్‌లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని** మానిఫెస్టో కమిటి చైర్మన్‌గా ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిన మంత్రి శ్రీధర్‌బాబుపై 420చీటింగ్ కేసు నమోదు చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఇచ్చిన హమీలన్నీ నెరవేరుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చే ఏడాదైనా ఒక్క హమీని అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. ఆనాడు ఎన్నికల ప్రచారంలో బాగంగా ముత్తారం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో బెల్ట్‌షాప్‌లను తొలగించాలనే మహిళల అభ్యర్థన మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన వెంటనే తమ అధిష్టానానికి ఈ విషయం చెప్పి బెల్ట్‌షాప్‌లు లేకుండా చేస్తామని ముత్తారం వేదికగా మహిళలకు ఇచ్చిన వాగ్దానం ఎటు పోయిందని ఆయన ప్రశ్నించారు. గత 40ఏండ్లుగా ఒకే కుటుంబానికి ఓట్లు వేసి అధికారం అప్పగిస్తే ఏం అభివృద్ధి పనులు చేశారో, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. తాము ప్రభుత్వ పనితీరును వైఫల్యాలను ప్రశ్నిస్తే కింది స్థాయి నాయకులతో దూషించేలా మాట్లాడించడం, తన సామాజిక వర్గ నాయకులతోనే తనపై దాడులు చేయించడం సరికాదని, మంథని అభివృద్ధిపై ఆలోచన చేయాలని ఆయన హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో చిన్నకాళేశ్వరం పూర్తి చేస్తామని మాట్లాడిన మంత్రి ఆనాడు ఎమ్మెల్యేగా ఇరిగేషన్ అధికారులతో సాధారణంగానే రివ్యూచేశానని, ఆ ప్రాజెక్టు పేరుతోనే తాము అధికారంలోకి వస్తామని మాట్లాడలేదా అని ఆయన ప్రశ్నించారు. ఓడేడు వంతెనపై ఆనాడు ప్రభుత్వంపై నిందెలు మోపిన మంత్రి ఈనాడు తమ ప్రభుత్వం అధికారంలోనే ఉంది కదా ఇప్పుడు ఒడేడ్ బ్రిడ్జి ఎందుకుపూర్తిచేయించడం లేదన్నారు. అలాగే కిషన్‌రావుపల్లి నుంచి భూపాలపల్లి వరకు రహదారి నిర్మాణం కోసం కేవలం రూ.4కోట్ల నిధులు మంజూరీచేయలేకపోతున్నారని, ఈ రహదారి నిర్మాణంతో భూపాలపల్లి వెళ్లేందుకు దూరభారం తగ్గుతుందని ఆయన వివరించారు. ఏడాది కాలంలో అనేకం చేస్తామని మభ్యపెట్టి ఒక్క అభివృద్ధి పనిచేయాలని అసమర్ధుడు మంథని ఎమ్మెల్యే అని ఆయన విమర్శించారు, ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన మంత్రి శ్రీధర్‌బాబుపై 420కేసు నమోదు చేయాలని పోలీసులకు రిజిష్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేయడం జరుగుతుందని పోలీసులు స్పందించకపోతే కోర్టును ఆశ్రయిస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ పాత్రికేయల సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు యెగోళపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, ఆరేపల్లి కుమార్, మాచిడి రాజు గౌడ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు

# నిర్వాసితులు ఇంటి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి

ఖమ్మం రైల్వే మూడవ లైన్ క్రింద ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులు, వారికి కేటాయించిన ఇండ్ల స్థలాలలో ఇంటి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని, వారికి అవసరమైన అన్ని రకాల మౌళిక వసతులు కల్పించుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.
రైల్వే మూడవ లైన్ ఏర్పాటుతో భూములు కోల్పోయిన వారికి రఘునాథపాలెం మండలం వెంకటాయపాలెంలో ఇళ్ల పట్టాలను అందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైల్వే 3వ లైన్ క్రింద పూర్తిగా ఇండ్లను కోల్పోయిన 58 మందికి వెంకటాయపాలెంలో 75 గజాల చొప్పున ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామని, వీరికి పట్టాలతో పాటు ఇంటి విలువ పరిహారం కూడా అందించామని అన్నారు.నిర్వాసితులు ప్రభుత్వం అందించిన ఇంటి పట్టాలతో ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని, వీరికి అవసరమైన త్రాగు నీటి సరఫరా, డ్రైనేజ్, విద్యుత్తు మొదలగు మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అమరావతి వెళ్ళే జాతీయ రోడ్డు, సర్వీస్ రోడ్డు ఈ ప్రాంతంలో వస్తాయని, ఇక్కడ భూములకు మంచి ధరలు పెరుగుతాయని అన్నారు.యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలు సమీపంలోనే నిర్మాణం అవుతున్నాయని, మీ పిల్లలు ఇక్కడే చదువుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అందించిన పరిహారం సద్వినియోగం చేసుకుంటూ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని, ఇక్కడ సమీపంలోనే కలెక్టరేట్ ఉన్నదని, వైద్య కళాశాల, ఆసుపత్రి వస్తాయని, ఈ ప్రాంతం చాలా విలువ కలిగిన ప్రాంతం అవుతుందని అన్నారు.ఖమ్మం నగరంలోని నిరుపేదలకు ఇండ్లు ఇచ్చే బాధ్యత, రోడ్డు వెడల్పు వంటి కార్యక్రమాల్లో ఇళ్లను కోల్పోయే వారికి సైతం నగరం చుట్టూ మంచి స్థలాల్లో చూసి ఇంటి పట్టాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, మునిసిపల్ కార్పొరేటర్లు తోట రాములు, కమర్తపు మురళీ, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆవిర్భావ వేడుకల ఏర్పాట్ల సమావేశం




**గోదావరిఖని :** గోదావరిఖనిలోని ఆర్జీ.1 జియం కార్యలయం సమావేశ హాలు నందు సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల గురించి శుక్రవారం నాడు గోదావరిఖనిలోని వివిధ పాటశాలల కరాస్పండెంట్స్ డ్యాన్స్ మాస్టర్స్, సేవా సభ్యులతో సాంస్కృతిక కార్యక్రమముల ఏర్పాట్ల గురించి సమావేశం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య ఆతిథులుగా యస్.ఓటు జియం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ కిరణ్ బాబు గార్లు పాల్గొని సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవముగా నిర్వహించలని తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి



**గోదావరిఖని:** ప్రభుత్వ పాఠశాలలో చదివి పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం ఎన్టిపిసి లోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను కలెక్టర్ ఆసక్తిగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సైన్స్ ఫెయిర్ లో ఆసక్తిగా పాల్గొన్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలకు విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన ఆహారం భోజనంగా అందించాలని, ఎటువంటి పొరపాట్లు జరగడానికి వెళ్లలేదని కలెక్టర్ అధికారులకు సూచించారు.పాఠశాలల్లో విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన వినోదం ఉండాలని, సైన్స్ ఫెయిర్ నిర్వహణ, పర్యాటక ప్రాంతాల చదవాల్సిన వంటి కార్యక్రమాలను ప్లాన్ చేయడం చాలా మంచిదని కలెక్టర్ తెలిపారు.అనంతరం రామగుండం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ , విద్యార్థులకు అందుతున్న ఆహారాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, జిల్లా సైన్స్ అధికారి రఘునందన్ రావు, మండల విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి** పట్టణంలోని అభివృద్ధి పనులను ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణ రావు పలువురు అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే టీఎఫ్ ఐడీసి నిదుల ద్వారా ప్రారంభం కానున్న పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తో కలిసి మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ అభివృద్ధి కొరకు నెల రోజుల క్రితం 30 కోట్ల రూపాయలతో పనులకు శంకుస్థాపన చేసుకుని పనులు మొదలు పెట్టడం జరిగిందని 9 ప్యాకేజీలకు గాను 7 ప్యాకేజీల పనులు మొదలు పెట్టడం జరిగిందని ఈనెల 4వ తేదీన పెద్దపల్లి పట్టణానికి వచ్చిన ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి 15 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా 4 ఎకరాల స్థలంలో నాలుగు కోట్ల రూపాయలతో పార్కు ఏర్పాటు చేసుకోవడం మిగతా 11 కోట్ల రూపాయలతో పెద్దపల్లి పట్టణంలోని అన్ని వార్డుల్లో అవసరం ఉన్నచోట సిసి రోడ్లు, మురికి కాలువలు, ఇతరత్రా పనులను చేసుకోవడం జరుగుతుందన్నారు. పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి రానున్న ఆరు నెలల్లో మరో 45 కోట్ల రూపాయల తో పనులు చేయుటకు అనుమతులు తీసుకోవడం జరిగిందని, పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహం నుండి జెండా చౌరస్తా వరకు,జెండా చౌరస్తా జెండా నుండి మజీద్ వరకు అలాగే జెండా నుండి సుభాష్ విగ్రహం వరకు 75 లక్షల రూపాయలతో 40 ఫీట్లతో బిటి రోడ్డు పనులను త్వరలోనే మొదలు పెట్టడం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు మున్సిపల్ ఏఈ, కౌన్సిలర్లతో కలిసి రోడ్డు వెడల్పు స్థలాలను పరిశీలించి, పట్టణ ప్రజలకు వారికి అనుకూలంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్లు, మురికి కాలువలు నిర్మాణం చేయిస్తామని, దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ , కౌన్సిలర్లు నూగిల్ల మల్లన్న, భూతగడ్డ సంపత్,పాగల సోని శ్రీకాంత్, మున్సిపల్ ఏఈ సతీష్ టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్, మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# వరంగల్ అభివృద్ధిపై రేవంత్ సర్కారు స్పెషల్ ఫోకస్ ఎందుకు?

**వరంగల్ :** తెలంగాణలో రాజధాని హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరం వరంగల్. అందుకే వరంగల్ అభివృద్ధిపై రేవంత్ ప్రభుత్వం దృష్టిపెట్టింది. తెలంగాణలో హైదరాబాద్ స్థాయిలో వేరే ఏ నగరం లేదు. ఆ స్థాయిలో అభివృద్ధి చెందే అవకాశం వరంగల్‌కే ఉండటంతో.. ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించి.. డెవలప్ చేస్తోంది. వరంగల్ నగరం అభివృద్ధి అయితే.. హైదరాబాద్‌పై ఒత్తిడి తగ్గే అవకాశం ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యే ఒకరు అభిప్రాయపడ్డారు.

### అన్నివిధాలా అవకాశం..

తెలంగాణలోని ఇతర జిల్లాలతో పోలిస్తే.. వరంగల్‌కు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. హైదరాబాద్‌తో పోటీపడే అవకాశం కేవలం వరంగల్‌కే ఉంది. ఇక్కడ ట్రైన్ కనెక్టివిటీ కీలకంగా మారింది. సౌత్, నార్త్ ఇండియాను కలిపే మార్గం వరంగల్ నుంచే వెళ్తుంది. కాజీపేట జంక్షన్ మీదుగా ఢిల్లీ, ముంబయి వంటి నగరాలకు రైళ్ల రాకపోకలు సాగుతున్నాయి.

### రోడ్లు..

వరంగల్ నుంచి ఎక్కడికైనా వెళ్లేలా రోడ్ల కనెక్టివిటీ ఉంది. ముఖ్యంగా వరంగల్ నుంచి హైదరాబాద్‌కు ఇప్పుడు కేవలం 2 గంటల్లో చేరుకోవచ్చు. అటు ఏపీలోని విజయవాడ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు వరంగల్ నుంచి రోడ్డు మార్గాల ద్వారా త్వరగా చేరుకోవచ్చు. గత పదేళ్లలో ఊహించని స్థాయిలో రోడ్ల అభివృద్ధి జరిగింది. ఇది వరంగల్ నగర అభివృద్ధికి బాటలు వేస్తోంది.

### నీరు, వనరులు..

చెరువులకు పెట్టింది పేరు వరంగల్ జిల్లా. ఇక్కడ కీలక ఇరిగేషన్ ప్రాజెక్టులు ఉన్నాయి. కాబట్టి నీటి కొరత అనే మాట లేదు. ఇక భూములు కూడా భారీగా ఉందుబాటులో ఉన్నాయి. ఏదైనా కంపెనీలు పెట్టుబడి పెట్టడానికి ముందుకొచ్చినా.. కీలకమైన భూమి, నీరు, కరెంట్ అందుబాటులో ఉన్నాయి. వరంగల్ నగరంలో ఏ స్థాయి వారైనా నివాసం ఉండటానికి అనుకూలంగా ఉంటుంది.

### ఎయిర్‌పోర్ట్..

వరంగల్ నగరానికి రైలు, రోడ్డు మార్గాలు బలం అయితే.. ఎయిర్‌పోర్ట్ లేకపోవడం బలహీనంగా మారింది. అందుకే రేవంత్ సర్కారు మామునూరు విమానాశ్రయంపై ఫోకస్ పెట్టింది. దీన్ని మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టింది. ఇటీవల మంత్రి పొంగులేటి.. ఎయిర్‌పోర్ట్ భూసేకరణపై ఆరా తీశారు. భూసేకరణ పూర్తయితే పనులు ప్రారంభం అయ్యే అవకాశం ఉంది. ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తే.. రైలు, రోడ్డు, విమాన మార్గాలు అందుబాటులో ఉంటాయి.

### ఏపీలో మాదిరిగా..

పొరుగున ఉన్న ఏపీలో రాజధాని విషయంలో గందరగోళ పరిస్థితులు ఉన్నా తెలంగాణలో అటువంటి సమస్య లేదు. కానీ.. ఏపీలో పెద్ద నగరాలు ఉన్నాయి.

ముఖ్యంగా విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం, గుంటూరు, కర్నూలు వంటి నగరాలు ఉన్నాయి. వాటిల్లో గుంటూరు మినహా.. అన్నిచోట్ల ఎయిర్‌పోర్టులు ఉన్నాయి. కానీ.. తెలంగాణలో పెద్ద నగరం అంటే కేవలం హైదరాబాద్ మాత్రమే ఉంది. వేరేచోట్ల ఎయిర్‌పోర్టులు కూడా లేవు. దీంతో సెకండ్ క్యాపిటల్‌గా వరంగల్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది.

### పొంగులేటి సమీక్ష..

రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా వరంగల్ నగర అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

వరంగల్ నగర అభివృద్ధిపై తాజాగా ఆయన సమీక్ష నిర్వహించారు. ఇన్నర్, ఔటర్ రింగు రోడ్డు, భద్రకాళి చెరువు అభివృద్ధి, విమానాశ్రయ నిర్మాణం తదితర అంశాలపై ఆయన చర్చించారు.

# ఉద్యమకారులకు అండగా... కాంగ్రెస్

## - అంతు చిక్కని రేవంత్ వ్యూహం

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ఏడాది ప్రభుత్వ పాలన వేడుకలు గులాబీ పార్టీకి కొత్త చిక్కులు తెచ్చి పెట్టాయి. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గులాబీ పార్టీలో ఓ ఎమ్మెల్సీని డిఫెన్స్‌లోకి లాగింది. ప్రజా పరిపాలన వేడుకల్లో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహానికి కొత్త రూపం ఇస్తూ.. సచివాలయంలో ఆవిష్కరించింది కాంగ్రెస్ పార్టీ. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా కృషి చేసిన కొంతమందికి కళాకారులకు సర్కార్ కోటి రూపాయాల నజరానాలు ప్రకటించింది. పైగా ఇంటి స్థలాన్ని కూడా ప్రకటించింది. ఇదంతా బాగానే ఉంది కానీ. నజరానా ప్రకటించిన జాబితాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పేరు కూడా ఉండడం పెద్ద చర్చకు దారితీసింది.కవి గోరటి వెంకన్న.. తన పాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారు. తన రాగాలతో ఉద్యమ స్ఫూర్తి రగిలించారు. తెలంగాణ ప్రజల్ని ఉద్యమం వైపు నడిపించారు. ప్రజాకవి గోరటి వెంకన్న హృదయమంతా పాటల సవ్వడితోనే మార్మోగిపోతోంది. ఆయన హృదయాన్ని పలకరిస్తే.. మన మనసు పులకరించి పోవాల్సిందే. ఆయన నోటి వెంట జానపదాలు జలపాతాల్లా ప్రవహిస్తూనే ఉంటాయి. అలాంటి ఉద్యమ కళాకారుడిని పెద్దల సభకు పంపించింది బీఆర్ఎస్. ఉద్యమ పార్టీగా బీఆర్ఎస్‌కు ముద్రపడింది. ఆ ముద్రను తొలగించేందుకు ఇప్పుడు బీఆర్ఎస్‌లో ఉన్న కీలక కళాకారుల్ని, ఉద్యమకారుల్ని కాంగ్రెస్ తన వైపు తిప్పుకునేందుకు ట్రై చేస్తోందని టాక్ వినిపిస్తోంది.ఇప్పటికే జయ జయహే తెలంగాణ పాటను రాష్ట్ర గీతంగా గుర్తించి ఆ పాట రాసిన అందెశ్రీని తమ వైపు తిప్పుకోగలిగారు. ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఉన్న గోరటి వెంకన్నకు ప్రభుత్వం కోటి రూపాయల నజరానా ప్రకటించడంతో భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్‌లో ఉన్న గోరటి వెంకన్న ఆ నజరానాను తీసుకుంటారా లేదా అని పెద్ద చర్చగా మారింది. ఓ కళాకారుడిగా తీసుకుంటే తప్పేంటని వాదించే వాళ్లు కూడా లేకపోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే నజరానాలను తీసుకుంటే ఆ పార్టీకి విధేయులుగా మారిపోయినట్లేనని చర్చ కూడా జరుగుతుంది. నజరానా పుచ్చుకుంటే బీఆర్ఎస్ పెద్దలు ఈ విషయాన్ని సీరియస్‌గానే అవకాశం కూడా ఉంది.దీంతో ప్రభుత్వ నజరానా తీసుకోవాలా వద్దా అని గోరటి వెంకన్న డైలామాలో ఉన్నట్లు సమాచారం. గోరటి వెంకన్న ఎక్కడ చేజారిపోతారోనని బీఆర్ఎస్ పార్టీ అలర్ట్ అయ్యింది. గోరటి వెంకన్నను కారు దిగకుండా చేసే బాధ్యతలను ఆయన సామాజికవర్గానికి చెందిన ఓ యువ నేతకు అప్పగించారు. దీంతో ఆయన రెండు, మూడ్రోజులుగా ఎమ్మెల్సీ గోరటి వెంకన్నను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. ఎమ్మెల్సీ సొంత పనులపై బయటకు వెళ్లినా ఆ యువ నేత మాత్రం నీడలా వెంటే ఉంటున్నారట.గోరటి వెంకన్న కూడా ప్రభుత్వ నజరానా తీసుకోనని.. తీసుకుంటానని ఇప్పటి వరకు క్లారిటీ ఇవ్వలేదు. దీంతో గోరటి వెంకన్న నిర్ణయం ఎలా ఉండబోతుందని ఉత్కంఠ మొదలైంది. ఇప్పటికే గోరటి వెంకన్న బీఆర్ఎస్ పార్టీతో అంటిముట్టన్నట్లు ఉంటున్నారు. ఇప్పుడు సడెన్‌గా కాంగ్రెస్ ప్రభుత్వం నజరానా ప్రకటించడంతో గోరటి వెంకన్న ఎలా రియాక్ట్ అవుతారని పెద్ద టాపిక్ గా మారింది.

# భారీగా పెరుగుతున్న మస్క్ ఆదాయం

**న్యూయార్క్ :** ఎలోన్ మస్క్ 400 బిలియన్ డాలర్ల మొత్తం సంపదను కలిగి ఉన్నటువంటి ప్రపంచంలోని మొదటి వ్యక్తిగా నిలిచాడు. ఇప్పటి వరకు ఎవరూ ఇలాంటి చరిత్ర సృష్టించలేదు. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం.. స్పేస్ ఎక్స్ వ్యాపార విక్రయాల కారణంగా.. ఎలాన్ మస్క్ నికర విలువలో 50 బిలియన్ డాలర్లు అనూహ్యంగా పెరిగాయి. తన కంపెనీ టెస్లా షేర్లలో భారీ పెరుగుదల తర్వాత మస్క్ సంపద ఊహించని విధంగా పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, ఎలోన్ మస్క్ నికర విలువ బుధవారం ఒక్క రోజే 62 బిలియన్ డాలర్లు పెరిగింది. మొత్తం నికర విలువ 447 బిలియన్ డాలర్లకు చేరుకుంది. విశేషమేమిటంటే, డొనాల్డ్ ట్రంప్ విజయం తర్వాత ఎలోన్ మస్క్ నికర విలువలో 183 బిలియన్ డాలర్లు పెరిగాయి. మరోవైపు, టెస్లా షేర్లు కూడా మంచి పెరుగుదలను చవిచూశాయి. డిసెంబర్ 4 నుండి టెస్లా షేర్లు 72 శాతానికి పైగా పెరిగాయి. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం స్పేస్ ఎక్స్, దాని పెట్టుబడిదారులు కంపెనీ ఉద్యోగులు, ఇతర వ్యక్తుల నుండి 1.25 బిలియన్ డాలర్ల విలువైన షేర్లను కొనుగోలు చేసేందుకు అంగీరించారు.

ఈ డీల్ తర్వాత స్పేస్ ఎక్స్ విలువ 350 బిలియన్ డాలర్లుగా మారింది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ స్టార్టప్‌గా అవతరించింది. ఈ ఒప్పందం కారణంగా ఎలాన్ మస్క్ నికర విలువలో 50 బిలియన్ డాలర్లు పెరిగాయి. మరోవైపు టెస్లా షేర్లు పెరగడం వల్ల ఎలాన్ మస్క్ సంపద కూడా పెరిగి 12 బిలియన్ డాలర్లు లాభపడింది. ఎలోన్ మస్క్ ఒక్క రోజులో 62 బిలియన్ డాలర్ల లాభం ఆర్జించాడు. ఆ తర్వాత అతని మొత్తం నికర విలువ 447 బిలియన్ డాలర్లకు పెరిగిందిఅధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ గెలిచిన తర్వాత ఎలాన్ మస్క్ సంపద పెరుగుదల మరింత పెరిగింది. నవంబర్ 5న ఎలోన్ మస్క్ నికర విలువ 264 బిలియన్ డాలర్లు. ఇప్పుడు అతని నికర విలువ 447 బిలియన్ డాలర్లు దాటింది. అంటే ఎలోన్ మస్క్ సంపద అతి తక్కువ సమయంలో 183 బిలియన్ డాలర్లు పెరిగింది. ప్రస్తుత సంవత్సరంలో 200 బిలియన్ డాలర్లకు పైగా పెరుగుదల కనిపించింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, జూలై 1, 2023 నాటికి, ఎలోన్ మస్క్ నికర విలువ 126 బిలియన్ డాలర్లు. ఇందులో సుమారు ఒకటిన్నర సంవత్సరాలలో 3.55 రెట్లు అంటే 255 శాతం పెరుగుదల కనిపించింది.మరోవైపు టెస్లా షేర్లలో మంచి పెరుగుదల ఉంది. బుధవారం ట్రేడింగ్ సెషన్‌లో, టెస్లా షేర్లు సుమారు 6 శాతం పెరిగాయి. జీవితకాల గరిష్ట స్థాయి 424.88డాలర్లకి చేరుకుంది. టెస్లా షేర్లు నవంబర్ 4 నుండి మంచి పెరుగుదలను చూస్తున్నాయి. నవంబర్ 4న కంపెనీ షేర్ల విలువ 242.84 డాలర్లు. ఇందులో ఇప్పటి వరకు 75 శాతం వరకు పెరుగుదల కనిపించింది. అమెరికా స్టాక్ మార్కెట్ ముగిసిన తర్వాత, టెస్లా షేర్లు 5.93 శాతం లాభంతో 424.77డాలర్ల వద్ద ముగిసింది.

ఎలోన్ మస్క్ ఈ సంవత్సరం ముగిసేలోపు 500 బిలియన్ డాలర్లపై దృష్టి పెట్టాడు. అక్కడికి చేరుకోవడానికి, ఎలోన్ మస్క్‌కి 15 రోజుల కంటే ఎక్కువ సమయం ఉంది. ఎలోన్ మస్క్‌కి 53 బిలియన్ డాలర్లు మాత్రమే అవసరం. అంటే 500 బిలియన్ డాలర్ల మార్కును చేరుకోవాలంటే, ఎలోన్ మస్క్ సంపద ప్రతిరోజూ సగటున 2.76 బిలియన్ డాలర్లు పెరగాలి. నవంబర్ 5 నుండి ప్రతిరోజూ ఎలోన్ మస్క్ సంపదలో సగటున 5 బిలియన్ డాలర్ల పెరుగుదల ఉంది. మస్క్ సంపద సంవత్సరం చివరి నాటికి 500 బిలియన్ డాలర్లకు చేరుకుంటుంది.

# మర్రి జనార్ధనరెడ్డికి భూదాన్ కేసు

**మహబూబ్ నగర్ :** తెలంగాణాలో భూదాన్ భూముల కేసు కొత్త మలుపు తిరుగుతోందా? స్కామ్ వెనుక అప్పటి బీఆర్ఎస్ నేతలున్నారా? మరో నలుగురికి ఈడీ ఎందుకు నోటీసులు ఇచ్చింది? బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి సంబంధమేంటి? ఇలా రకరకాల ప్రశ్నలు బీఆర్ఎస్ శ్రేణులను వెంటాడుతున్నాయి.తెలంగాణ భూదాన్ భూముల కేసులో తీగ లాగితే డొంక కదులుతోంది. ఈ స్కామ్‌లో అప్పటి కలెక్టర్ ఐఏఎస్ అమోయ్‌కుమార్ విచారించింది ఈడీ. ఆయన నుంచి విచారణ మొదలుపెట్టిన ఈడీ, దిగువస్థాయి అధికారులు ఆర్డీఓ, తహశీల్దార్ ఇలా అందర్నీ పిలిచి విచారణ చేపట్టింది. వారి నుంచి కీలక సమాచారం తీసుకుంది ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్.వివరాలన్నీ క్రోడీకరించిన తర్వాత తాజాగా మరో నలుగురికి నోటీసులు జారీ చేసింది. వారిలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డితోపాటు మరో ఇద్దరు బిల్డర్లు ఉన్నారు. వారిలో వంశీరాం బిల్డర్స్ సుబ్బారెడ్డికి సైతం నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16న విచారణకు హాజరుకావాలని అందులో ప్రస్తావించింది.ఆమోద డెవలపర్స్ కు చెందిన సూర్య తేజతో పాటు కేఎస్ఆర్ మైన్స్‌కు చెందిన సిద్ధారెడ్డి ఇందులో లాభ పడినట్లు గుర్తించింది ఈడీ. ఈ వ్యవహారం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. వీరి నుంచి సమాచారం తీసుకున్న తర్వాత మరికొందర్ని విచారణకు పిలిచే అవకాశమున్నట్లు వార్తలొస్తున్నాయి.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామంలో 50 ఎకరాల భూదాన్ భూమి అన్యాక్రాంతం కావడంపై విచారణ చేస్తోంది ఈడీ. సర్వే నెంబర్ 181, 182 లోని 100 ఎకరాల భూమిపై కొంతకాలంగా వివాదం నలుగుతోంది. అందులో 50 ఎకరాలు భూమిని భూదాన్ బోర్డుకు చెందినదిగా వాదిస్తోంది సంబంధిత బోర్డు.

కాల క్రమేణా ఆ భూములు చేతులు మారుతూ వచ్చింది. చివరకు 2021లో హజీఖాన్ వారసురాలిని తానేనంటూ ఖాదురున్నీసా అనే మహిళ దరఖాస్తు చేసుకోవడం, ఆమెపై భూములు రిజిస్ట్రేషన్ జరిగి పోవడం చకచకా జరిగిపోయింది. దీనివెనుక అప్పటి కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్, ఆర్ఐలు స్థాయి అధికారులంతా ఆమెకు అనుకూలంగా పని చేసినట్టు ఈడీ గుర్తించింది.అనేక మలుపులు తిరిగిన ఈ ల్యాండ్ వ్యవహారం చివరకు న్యాయస్థానం వరకు చేరింది. కోర్టు ఆదేశాలతో కేసు నమోదు అయ్యింది. దీని ద్వారా ఎవరెవరు లబ్ది పొందారు అనేదానిపై కూపీ లాగింది ఈడీ. ఆయా భూములు రియల్ ఎస్టేట్ కంపెనీల చేతికి వెళ్లినట్టు తేలింది.ఇందుకు భారీగా ఆర్థిక లావాదేవీలు జరగడంతో ఈడీ రంగంలోకి దిగేసింది. కలెక్టర్ మొదలు దిగువ స్థాయి అధికారులను పిలిచి విచారించిన విషయం తెల్సిందే. మాజీ ఎమ్మెల్యే జనార్ధన్‌రెడ్డితోపాటు రియల్‌ఎస్టేట్ బిల్డర్లను విచారిస్తే ఇంకెన్ని విషయాలు బయటపడతాయో? దీని వెనుక అసలు సూత్రధారులు బయటపడతారా, లేదా అనేది చూడాలి.

# ఆగని అతుల్ ఆత్మహత్య కేసు లొల్లి..

## - దేశవ్యాప్తంగా ట్రెండ్ అవుతున్న మెన్ టూ

**లక్నో :** దేశవ్యాప్తంగా విడాకులు తీసుకుంటున్న జంటల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. అయితే, వీరిలో కొన్ని జంటలు ఇద్దరి మధ్య పూర్తి అవగాహనతో, ఒకరినొకరు గౌరవించుకుంటూ విడాకుల ప్రక్రియను పూర్తిచేసుకుంటున్నాయి. కానీ, కొన్ని జంటల మధ్య ఈ వ్యవహారం తీవ్ర వివాదానికి దారితీస్తుంది. ముఖ్యంగా ఘర్షణ వాతావరణంలో పురుషుల నుండి విడిపోయిన మహిళలకు వరకట్న వేధింపుల చట్టం ఆయుధంగా మారుతుందా.. ఈ చట్టం ఎక్కువ శాతం దుర్వినియోగం అవుతోందా? అనే వాదన తెరపైకి వస్తుంది. ఈ క్రమంలో తాజాగా బెంగళూరులో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అతుల్ సుభాష్ ఉదంతంపై దేశవ్యాప్తంగా తీవ్ర చర్చ జరుగుతుంది. తన ఆత్మహత్యకు ముందు అతుల్ 23 పేజీల సూసైడ్ నోట్ తో పాటు ఓ వీడియోను విడుదల చేశాడు. అందులో అతను ఆత్మహత్యకు గల కారణాలను వెల్లడించాడు. ఈ ఉదంతం ప్రస్తుతం సోషల్ మీడియాలో పెను సంచలనం సృష్టిస్తుంది. మెన్ టూ అనే హ్యాష్‌ట్యాగ్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.యూపీకి చెందిన అతుల్ సుభాష్ సాఫ్ట్ వేర్ ఉద్యోగి. ఓ ఐటీ కంపెనీలో డైరెక్టర్ గా పనిచేస్తూ మారతహళ్లిలోని మంజునాథ లేఅవుట్లో ఉంటున్నాడు. అతనికి నిఖితా సింఘానియాతో పెళ్లైంది. నాలుగేళ్ల కుమార్తె ఉంది. అతుల్ తో గొడవపడి కొంతకాలం క్రితం తన భార్య యూపీలోని తన పుట్టింటికి వెళ్లింది. ఆ తరువాత భర్తపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో వారిద్దరి వివాదం తీవ్రమైంది. తన అత్త కట్నం కోసం వేధించినట్లు, నా భర్త మద్యం తాగి వచ్చి నన్ను కొట్టేవాడని, నన్ను పశువులా చూసేవాడని, నన్ను బెదిరించి జీతం మొత్తం తన ఖాతాలోకి బదలాయించుకునేవాడని తన ఫిర్యాదులో పేర్కొంది. మొత్తం తన భర్తపై తొమ్మిది కేసులు నమోదయ్యాయి. అయితే, అతుల్ తన సూసైడ్ లేఖలో ఇలా వ్రాశాడు.. "నాపై వచ్చిన వచ్చిన ఆరోపణలు చాలా హాస్యాస్పదంగా ఉంది. నేను నా భార్య నికితా సింఘానియా, ఆమె కుటుంబం నుంచి రూ. 10లక్షల కట్నం డిమాండ్ చేశానట.. నా భార్య ఇంటి నుంచి వెళ్లినప్పుడు నా సంపాదన ఏడాదికి రూ. 40లక్షలు అని, తరువాత ఏడాదికి రూ.80లక్షలు సంపాదిస్తున్నానని చెప్పింది. రూ. 80లక్షలు సంపాదించే వ్యక్తి రూ. 10లక్షలు డిమాండ్ చేసి భార్యాపిల్లలను వదిలేస్తారా" అంటూ అతుల్ ప్రశ్నించాడు.అతుల్ తన లేఖలో న్యాయస్థానంపైనా ఆరోపణలు చేశాడు. భరణం ఇవ్వలేకపోతే చచ్చిపోవచ్చు అని న్యాయస్థానంలో జడ్జి ఎదుటే భార్య అతడిని అనడం, దానికి న్యాయమూర్తి నవ్వడంతో సుభాష్ ను తీవ్రగా బాధించింది. తనను వేధించిన వారిని శిక్షించే వరకు తన ఎముకలను దహనం చేయొద్దని అతుల్ లేఖలో డిమాండ్ చేశాడు. అవినీతికి పాల్పడిన న్యాయమూర్తి, నా భార్య, ఇతర వేధింపులు దోషులు కాదని కోర్టు నిర్ణయిస్తే, తన బూడిదను కోర్టు వెలుపల ఒక గాడిలో వేయాలని అతుల్ తెలిపాడు. ఇలా వేధించే వారికి కోర్టు సుదీర్ఘకాలం శిక్షలు వేయాలని, తన భార్య లాంటి వాళ్లను జైలుకు పంపకపోతే ఇలాంటి వాళ్లకు ధైర్యం పెరిగి భవిష్యత్తులో సమాజంలోని ఇతరులపై మరిన్ని తప్పుడు కేసలు పెడతారని అతుల్ తనలేఖలో ప్రస్తావించాడు. తాజాగా అతుల్ బంధువు ఓ మీడియా ఛానెల్ తో మాట్లాడుతూ.. నా సోదరుడికి న్యాయం జరగాలని నేను కోరుకుంటున్నా.. పురుషులకు కూడా ఈ దేశంలోని చట్ట ప్రక్రియ నుంచి న్యాయం అందాలి. న్యాయమూర్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అవినీతి కొనసాగితే ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుంది.

మెల్లగా న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతోంది. తాము ఏటీఎం యంత్రాల వలే మారిపోతామనే భావనతో పెళ్లిళ్లు అంటేనే పురుషులు భయపడే పరిస్థితి దారితీస్తుందని వ్యాఖ్యానించాడు అతుల్ సుభాష్ ఆత్మహత్య కేసుపై చర్చ జరుగుతున్న వేళ "భరణం మంజూరులో పరిగణలోకి తీసుకోవాల్సిన కీలకమైన ఎనిమిది పాయింట్ల ఫార్ములా'ను సుప్రీంకోర్టు ప్రకటించింది. ఓ కేసు విచారణలో జస్టిస్ విక్రమ్, జస్టిస్ ప్రసన్న బి వరాల ధర్మాసనం వీటిని వెల్లడించింది. ఇరు పక్షాల ఆర్థిక, సామాజిక హోదాలను పరిగణలోకి తీసుకోవాలని, భార్యాబిడ్డల అవసరాలు, ఇరుపక్షాల విద్యార్హతలు, ఉద్యోగ హోదాలు, కేసు వేసిన వ్యక్తి సొంత సంపాదన, ఆస్తులు, వివాహ బంధంలో ఉన్న వేళ ఆ మహిళ అనుభవించిన జీవన ప్రమాణాలు, కుటుంబ బాధ్యతలకోసం వదులుకొన్న ఉపాధి అవకాశాలు, భర్త ఆర్థిక సామర్థ్యం, సంపాదన, నిర్వహణ ఖర్చులు, అప్పులను పరిగణలోకి తీసుకోవాలని ఇతర కోర్టులకు అత్యున్నత న్యాయస్థానం సూచించింది. అయితే, తాజాగా న్యాయస్థానం సూచనలతో వరకట్నం వేధింపుల చట్టం కింద పురుషులకు ఎంత మేరకు ఉపశమనం లభిస్తుందనే అంశంపైనా చర్చ జరుగుతుంది.

# సంపాదకీయం

## పొంచి ఉన్న పొరుగు ముప్పు

బంగ్లాదేశ్ నిజ స్వరూపం ఇప్పుడిప్పుడే బయటపడుతోంది. తూర్పు పాకిస్తాన్ పేరును సార్థకం చేసుకోవాలని అనుకుంటుంది. యూనస్‌ని రబ్బర్ స్టాంప్ చేసి పాకిస్తాన్, బంగ్లాదేశ్ ఆర్మీ, గేమ్ ఆడుతున్నట్లు కనిపిస్తుంది. పాకిస్తానీయులు బంగ్లాదేశ్ వెళ్లడానికి సెక్యూరిటీ క్లియరెన్స్ ఎత్తేశారు. బంగ్లా పాకిస్తాన్‌కు దగ్గరౌతుందనడానికి ఇది పెద్ద నిదర్శనంగా కనిపిస్తోంది. ఇండియా సహకారంతో స్వతంత్ర దేశంగా అవతరించిన బంగ్లాదేశ్, భారత్‌కే ముప్పుగా మారుతుందనే సందేహం వస్తోంది. బంగ్లాదేశ్‌లో మధ్యంతర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు చూస్తుంటే.. భారత వ్యతిరేక పాకిస్తాన్‌కు మరింత దగ్గరవుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయ్. విద్యార్థి ఉద్యమంతో మొదలైన బంగ్లాదేశ్ ఉద్రిక్తత.. తర్వాత, భారత వ్యతిరేక ఉద్యమంగా మార్పు చెందడం చాలా అనుమానాలను రేపింది.బంగ్లాదేశ్ మిలటరీ కనుసన్నల్లో ఏర్పాటైన యూనస్ మధ్యంతర ప్రభుత్వం దీనికి మరింత ఆజ్యం పోసింది. నోబెల్ శాంతి బహుమతి పొందిన మహమ్మద్ యూనస్.. తన దేశాన్ని తీవ్రమైన అశాంతి దిశగా నడిపే నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా, యూనస్‌కి అధికారం వచ్చిన తర్వాత ఉగ్రవాదుల్ని పెంచి పోషించే పాకిస్తాన్‌కు బంగ్లాదేశ్ మరింత దగ్గరయ్యింది. పాకిస్తాన్ నాయకులతో పెరిగిన సంప్రదింపుల నుండి పాక్‌తో చేసుకుంటున్న మిలటరీ ఒప్పందాల వరకూ చాలా అంశాల్లో పాక్-బంగ్లాదేశ్‌ల మధ్య బంధం బలపడుతూ ఉంది. బంగ్లాదేశ్ పాకిస్తాన్ నుండి భారీ సంఖ్యలో ఆయుధాలను కొనుగోలు చేసింది. దీని తర్వాత, కొన్ని రోజుల క్రితమే, బంగ్లాదేశ్- భారత్ సరిహద్దుల్లో అత్యంత బలమైన వార్ డ్రోన్లను మోహరించింది. నిఘా కోసం మాత్రమే పెట్టామంటూ బొంకింది కూడా. ఇక, తాజాగా, మిలటరీ ఆదేశాలతో నడుస్తున్న యూనస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో పాకిస్తానీయులు బంగ్లాదేశ్ రావాలంటే సెక్యూరిటీ క్లియరెన్స్ తప్పనిసరిగా ఉండేది. అలాంటిది, ఇప్పుడు ఆ క్లియరెన్స్ ఏమీ లేకుండానే వీసాలకు అనుమతి ఇచ్చేశారు పాక్ ఉగ్రవాదులు కూడా స్వేచ్ఛగా బంగ్లాదేశ్‌లోకి అడుగుపెట్టడానికి ఎంట్రీ మరింత సులువుగా మార్చారు. బంగ్లాదేశ్ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని సెక్యూరిటీ సర్వీసెస్ విభాగం.. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ఈ మేరకు సమాచారం ఇచ్చినట్లు ఆ దేశ స్థానిక మీడియా చెప్పింది. అయితే, ప్రభుత్వం నిర్ణయంపై అక్కడ నుండి ఎలాంటి కామెంట్లూ రాలేదు. గతంలో, తమ దేశంలోకి ఉగ్రవాదుల్ని రాకుండా అరికట్టడానికి చేసిన చట్టాన్ని ఇప్పుడు ఎందుకు ఎత్తేశారనే దానిపై ఎలాంటి విశ్లేషణ లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది.2019 నుండి.. పాకిస్తాన్ పౌరులు బంగ్లాదేశ్ వీసా పొందాలంటే బంగ్లా సెక్యూరిటీ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ నుండి "నో అబ్జెక్షన్" సర్టిఫికేట్ పొందాలి. ఆ సమయంలో పాకిస్తాన్-బంగ్లాదేశ్ మధ్య కొనసాగుతున్న రాజకీయ, దౌత్యపరమైన ఉద్రిక్తతల మధ్య భద్రతా ప్రోటోకాల్స్‌లో భాగంగా ఈ విధానం ప్రవేశపెట్టారు. అయితే, మహ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వంలో పాకిస్తాన్-బంగ్లాదేశ్ సంబంధాలను మెరుగుపరచడంలో భాగంగా ఈ విధానాన్ని రద్దు చేశారు. ఇకపై, సెక్యూరిటీ క్లియరెన్స్ అవసరం లేదంటూ నిర్ణయం తీసుకున్నారు. నవంబర్‌లో కరాచీ నుండి చిట్టగాంగ్‌కు నేరుగా కార్గో నౌకల తరలింపును బంగ్లాదేశ్ ప్రభుత్వం అనుమతించిన ఒక నెల తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది.డిసెంబర్ 3న, బంగ్లాదేశ్‌లోని పాకిస్తాన్ హైకమిషనర్ సయ్యద్ అహ్మద్ మరూఫ్, బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ అధినేత బేగం ఖలీదా జియాను తన ఇంటిలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం ఈ ప్రకటన రావడం చర్చకు దారి తీసింది. దేశ భద్రతకు అవసరమైన ఈ చర్యను మాఫీ చేయడంపై చాలా మంది విమర్శలు కూడా చేస్తున్నారు. ఖలీదా జియా బంగ్లాదేశ్ ప్రభుత్వంలో ఎలాంటి అధికారిక హోదాలో లేకపోయినప్పటికీ.. ఆమే సలహా మేరకే ఇది జరిగినట్లు కొందరు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో.. బంగ్లా ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్-ఉజ్-జమాన్ కనుసన్నల్లో గవర్నమెంట్ చీఫ్ సలహాదారుగా ఉన్న యూనస్ రబ్బర్ స్టాంప్‌లా వ్యవహరిస్తున్నారనే కామెంట్లు వస్తున్నాయి.ప్రస్తుతం, బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలపై ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్ ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్ నేతృత్వంలో ఉగ్రవాదులు, ఛాందసవాదులను అనుమతించే "ఫాసిస్ట్ పాలన" నడుస్తుందని ఆరోపించారు. డిసెంబర్ 8న లండన్‌లో విదేశీ అవామీ లీగ్ మద్దతుదారుల సమావేశానికి వర్చువల్‌గా చేసిన ప్రసంగంలో హసీనా ఈ వ్యాఖ్యలు చేశారు. తన ప్రభుత్వాన్ని కూలదోసిన జూలై-ఆగస్టు అల్లర్ల వెనక యూనస్ "మాస్టర్ మైండ్" ఉందని కూడా ఆమె ఆరోపించారు.ఆగస్టు 5 నుండి, మైనార్టీలు, హిందువులు, క్రైస్తవులు, బౌద్ధుల ప్రార్థనా స్థలాలపై దాడులు విపరీతంగా జరుగుతున్నాయనీ.. యూనస్ పాలనలో జమాత్, ఉగ్రవాదులు స్వేచ్ఛగా తిరుగుతున్నారంటూ విమర్శించారు. కాల్పులు, హత్యలకు పాల్పిడిన ఉగ్రవాదులు, నేరస్థులకు యూనస్ ప్రభుత్వం క్షమాభిక్ష కల్పిస్తోందని హసీనా ఆరోపించారు. హసీనా విడుదల చేసిన 37 నిమిషాల ఆడియో రికార్డింగ్‌ను బంగ్లాదేశ్ స్టూడెంట్స్ లీగ్, బంగ్లాదేశ్ అవామీ లీగ్ ఫేస్‌బుక్ పేజీలో షేర్ చేశారు.అయితే, ఈ కీలక పరిణామల మధ్య తాజాగా భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ డిసెంబర్ 9న ఢాకా పర్యటించారు. అక్కడ, యూనస్‌తో సమావేశమైన మిస్రీ? బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీల భద్రతపై ఆందోళనను తెలియజేశారు. "సాంస్కృతిక, మత, దౌత్యపరమైన ఆస్తులపై దాడులు చేయడం విచారకరమని" మిస్రీ, యూనస్‌కు చెప్పినట్లు తెలుస్తోంది. అయితే, ఇటీవల, దేశ ద్రోహం కేసులో బంగ్లా పోలీసులు అరెస్ట్ చేసిన ఇస్కాన్ గురువు చిన్మోయ్ కృష్ణ దాస్ కేసును వాదించే న్యాయవాదిని కూడా కేసును వాదించకుండా నిరోధించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.దేశం చట్టపరమైన హక్కులను ఉల్లంఘిస్తుందని ఆరోపిస్తున్నారు. ఇక, బంగ్లాదేశ్‌లో ప్రస్తుతమున్న పరిస్థితిపై యూరోపియన్ యూనియన్ కూడా స్పందించింది. యూనస్ నేతృత్వంలో నడుస్తున్న ప్రభుత్వం చట్టపరమైన పాలనకు ప్రాధాన్యతనివ్వాలని, విధి విధానాలను గౌరవించాలని, దేశ పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడాలని కోరింది. బంగ్లాదేశ్‌లో మానవ హక్కుల ఉల్లంఘన ఆరోపణలపై తీవ్రంగా స్పందించింది. ఏది ఏమైనప్పటికీ? భారతదేశానికి వ్యతిరేకిగా.. చైనాకు అనుకూలంగా ఉన్న బంగ్లా ఆర్మీ చీఫ్, జనరల్ వాకర్-ఉజ్-జమాన్ ఆదేశాలమేరకే మహ్మద్ యూనస్ ప్రభుత్వం నడుస్తుందనే వాదన గట్టిగా ఉంది. అందుకే, భారత్‌కు వ్యతిరేకంగా బంగ్లాదేశ్, పాకిస్తాన్‌కు దగ్గరౌతుందని నిపుణులు కూడా భావిస్తున్నారు.

# రాజధాని అమరావతే

## – చిక్కుముడులకు పరిష్కారం...

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణంలో సాంకేతికంగా ఉన్న చిక్కుముడులను కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తోంది. అమరావతి చుట్టూ అల్లుకున్న వివాదాలను పరిష్కరించేలా చర్యలు ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధానిగా అమరావతి మాత్రమే ఉంటుందని సుప్రీం కోర్టులో అఫిడవిట్ సమర్పించింది.అమరావతి నిర్మాణం చుట్టూ వైసీపీ ప్రభుత్వం సృష్టించిన న్యాయపరమైన వివాదాలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అమరావతి మాత్రమే ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా పరిగణించడంతో పాటు రాష్ట్ర రాజధాని అమరావతిని కొనసాగించాలనే నిర్ణయానికి వచ్చినట్టు సుప్రీం కోర్టుకు వివరించింది. మూడు రాజధానుల నిర్ణయానికి వ్యతిరేకంగా ఏపీ హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ జగన్ ప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే గత ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలైంది. దీంతో వివాదాన్ని ముగించాలని ఎన్డీఏ భావిస్తోంది.ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భవిష్యత్తులో అమరావతికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పక్కాగా రాజధానిని ఖరారు చేసేలా అడుగులు వేస్తున్నారు. సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న వివాదాన్ని పరిష్కరించిన తర్వాత రాజధానిని సాధికారికంగా ప్రకటించేందుకు చర్యలు చేపట్టనున్న ప్రభుత్వం యోచిస్తోంది.రాజధాని మాస్టర్ ప్లాన్ అమలు చేయడంతో పాటు భూసమీకరణలో నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు చట్టపరంగా నెరవేర్చాల్సిన హామీ ప్రకారం అమరావతిని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. రాష్ట్ర ప్రభుత్వ వైఖరితో గత ప్రభుత్వ దాఖలు చేసిన పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.రాజధాని నిర్మాణంతో పాటు రాజధాని ప్రాంత అభివృద్ధి. భూములిచ్చిన రైతులకు భాగంగా అభివృద్ధి చేసిన ప్లాట్లను అన్ని రకాల మౌలిక వసతులతో మూడేళ్లలో పూర్తి చేస్తామని సుప్రీం కోర్టుకు ఇచ్చిన అఫిడవిట్‌లో ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఏపీ రాజధాని విషయంలో వైసీపీ ప్రభుత్వ నిర్ణయంపై ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పుతోపాటు, సుప్రీంకోర్టు జారీ చేసే ఆదేశాలకు కట్టుబడి ఉంటామని పేర్కొంది. రాజధాని విషయంలో నెలకొన్న సందిగ్ధతకు ముగింపు పలికేలా, ఇప్పటికే జరిగిన జాప్యం, నష్టాన్ని, రైతులు, రాష్ట్ర ప్రజల న్యాయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం కోర్టు ముందున్న స్పెషల్ లీవ్ పిటిషన్‌పై విచారణ ముగించాలని కోరింది.అమరావతి రాజధాని అంశానికి సంబంధించిన కేసుల విచారణ గురువారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం 16 పేజీల అఫిడవిట్ దాఖలు చేసింది.సచివాలయం కోసం శాశ్వత భవనాలు సిద్ధమైన తరువాత ప్రస్తుతం ఉన్న భవనాలను ఇతర అవసరాల కోసం వినియోగిస్తామని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. హైకోర్టు న్యాయ మూర్తులు, మంత్రులు, అఖిలభారత సర్వీస్ అధికారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నివాసాల కోసం 2018-19లోనే భవన నిర్మాణాలు ప్రారంభమయ్యాయని సీఎస్ వివరించారు. ఏపీ ప్రభుత్వం సమర్పించిన అఫిడవిట్‌లో ఏముందంటే..ఏపీ ప్రభుత్వం 2014లో ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి అథారిటీ చట్టాన్ని చేసి ఏపీసీఆర్డీఏని ఏర్పాటు చేసింది. గవర్నర్ ఆమోదముద్రతో ఆ చట్టాన్ని 2014 డిసెంబర్ 30న గెజిట్ ప్రచురించారు. విజయవాడ, గుంటూరు నగరాల మధ్య కృష్ణా నదివెంబడి ఉన్న 24 రెవెన్యూ గ్రామాల్లో 53,748 ఎకరాల విస్తీర్ణాన్ని రాజధాని నగర ప్రాంతంగా గుర్తించి 2014 డిసెంబర్ 30న జీఓ ఎంఎస్ నం.254ను విడుదల చేశారు. సీఆర్డీఏ చట్టంలోని సెక్షన్ 3(3)ప్రకారం మొత్తం 122 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని రాజధాని ప్రాంతంగా గర్తించారు. ఆ తర్వాత 2015 జూన్ 9న విడుదల చేసిన జీఓ ఎంఎస్ నెం. 141లో రాజధాని ప్రాంతాన్ని 122 చ.కి.మీ.కి బదులుగా 217 చ.కి.మీలుగా సవరించారు. అమరావతి రాజధాని మాస్టర్ ప్లాన్ చట్టంలోని సెక్షన్ 39 ప్రకారం 2016 ఫిబ్రవరి 23న ప్రచురించింది. మాస్టర్ ప్లాన్?లో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కొన్ని హామీలు ఇచ్చింది. అమరావతిని కేవలం ప్రభుత్వ పరిపాలనా నగరంగానే కాకుండా ఆర్థిక కూడలిగా తీర్చి దిద్దుతామని రైతులకు హామీ ఇచ్చింది. అమరావతిలో కనీసం లక్ష నుంచి 1.5 లక్షల మంది నివసించేలా ఒక్కోటి వెయ్యి ఎకరాల్లో 27 టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తామని ప్రణాళికలో పేర్కొన్నారు. ప్రతి టౌన్ షిప్ 250 ఎకరాల చొప్పున నాలుగు భాగాలుగా విభజించి అక్కడ నివాస ప్రాంతాలకు నడిచి వెళ్లేంత దూరంలో ప్రాథమిక పాఠశాల, షాపింగ్ ఉండేలా చూస్తామని వివరించారు. కృష్ణానదికి అభిముఖంగా సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు చేసి, అక్కడ అన్ని ముఖ్యమైన కార్పొరేట్, ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్మెంట్స్ ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పించాలని నిర్ణయించింది.

2016 ఫిబ్రవరి 23న ప్రకటించిన మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అమరావతిని అభివృద్ధి చేస్తుందని నవ నగరాల ఇతివృత్తంతో దశల వారీగా 2050 వరకు ఈ ప్రక్రియ సాగుతుందని సీఎస్ అఫిడవిట్‌లో వివరించారు. భవిష్యత్తులో ఎదురయ్యే అవసరాలు, అవకాశాలపై ఆధారపడి ఈ ప్రక్రియ కొనసాగుతుందని సుప్రీంకోర్టు ఇచ్చే తదుపరి ఆదేశాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంటుందని కూటమి ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో న్యాయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం కోర్టు ముందున్న ఎస్ఎల్పీపై విచారణ ముగించాలని కోరింది. ఈ పిటిషన్‌పై నేడు చీఫ్ జస్టిస్ విచారణ జరపనున్నారు.

# అందుబాటులోకి లిక్కర్ ధరలు

**ఏలూరు :** ఏపీలో కొన్ని బ్రాండ్ల మద్యం ధరల్ని తగ్గిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి పది రోజులు గడుస్తున్నా దుకాణాల్లో మాత్రం అమల్లోకి రాకపోవడంపై హెచ్‌టి తెలుగు కథనానికి ఎక్సైజ్ శాఖ స్పందించింది. తక్షణం కొత్త ధరల్ని అమలు చేయాలని ఆదేశించడంలో ధరలు తగ్గించుకున్న సంస్థలు మార్పులు చేశాయి. ఏపీ బేవరేజీస్ కార్పొరేషన్‌కు సరఫరా చేసే బాటిళ్లపై కొత్త ధరల్ని అంటించారు. మరో నెలరోజుల వరకు పాత ధరలతోనే కొనసాగాలని భావించినా ప్రజల్లో వ్యతిరేకత వస్తుందనే ఉద్దేశంతో ధరల్ని సవరించారు. ఎక్సైజ్ శాఖ ఉత్తర్వుల్లో పాత స్టాక్ పూర్తయ్యే వరకు అని మెలిక పెట్టడంతో మరికొన్ని వారాల పాటు పాత ధరలతోనే అమ్ముకోవాలని అయా బ్రాండ్లు భావించాయి.ఆంధ్రప్రదేశ్ మద్యం ధరల తగ్గింపు ప్రకటనలో మతలబును ఎక్సైజ్ సరిచేసింది. మూడు ప్రధాన బ్రాండ్ల మద్యం ధరల్ని తగ్గిస్తూ కొద్ది రోజుల క్రితం ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో మద్యం ధరల్ని సవరించిన ప్రతి సందర్భంలో ధరల తగ్గింపు తక్షణం అమల్లోకి వస్తుందని ప్రకటించేది. అయితే ఇటీవల ఎక్సైజ్ శాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో పాత స్టాక్ అమ్మకాలు పూర్తైన తర్వాత తగ్గింపు అమల్లోకి వస్తుందని అయా కంపెనీలకు అనుకూలంగా మెలిక పెట్టింది. దీంతో మద్యం బాదుడు కొనసాగుతోంది. వైసీపీ హయంలో ఉన్న ధరలే ఇంకా కొనసాగుతున్నాయి.తెలుగు రాష్ట్రాల్లో అత్యధికంగా డిమాండ్ ఉన్న మద్యం బ్రాండ్లలో కొన్ని బ్రాండ్లు తమ ధరల్ని తగ్గించుకున్నాయి. ఇందులో ప్రముఖ సినీనటుడి పేరుతో చలామణీలో ఉన్న బ్రాండ్ కూడా ఉంది. గత ఐదేళ్లలో ఏపీలో అన్ని రకాల మద్యం బ్రాండ్ల ధరల్లో 100 నుంచి 150శాతం పెరుగుదల నమోదైంది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మద్యం అమ్మకాలు, ధరల దోపిడీపై టీడీపీ, జనసేన, బీజేపీలు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించాయి.తాము అధికారంలోకి వస్తే ధరలు తగ్గిస్తామని టీడీపీ, జనసేనలు ఎన్నికల్లో విస్తృతం ప్రచారం చేశాయి. ఈ క్రమంలో సినీ నటుడి బ్రాండ్‌గా ప్రచారంలో ఉన్న ఓ మద్యం కంపెనీ ధరల్ని తగ్గించుకుంటున్నట్టు ఎక్సైజ్ శాఖకు ప్రతిపాదనలు చేయడంలో వెంటనే అమోదించడం జరిగిపోయింది. అయితే ఆ ధరలు తగ్గింపు మాత్రం జనానికి చేరలేదు. రాష్ట్ర వ్యాప్తంగా మరికొన్ని వారాలకు సరిపోయే నిల్వలు ఏపీబీసీఎల్ గోదాముల్లో ఉంది.దుకాణాల్లో ఉన్న స్టాక్ కూడా ధరలు తగ్గించి పది రోజులైనా తరిగిపోవడం లేదు. ప్రస్తుతం విక్రయిస్తున్న బాటిళ్లపై 2024 సెప్టెంబర్‌లో తయారైనట్టు లేబుల్స్ ఉన్నాయి. ఈ లెక్కలో నవంబర్ చివరి వారంలో ఎక్సైజ్ ఉత్తర్వులు జారీ అయ్యే వరకు డిస్టిలరీల్లో మద్యం ఉత్పత్తి జరిగి ఉంటుంది. అవన్నీ పూర్తిగా అమ్మే వరకు జనం పాత ధరలకే మద్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉండొచ్చని అంచనాదక్షిణాది రాష్ట్రాల్లో మద్యం విక్రయాలతో ఖజానా నింపుకోవచ్చని వైసీపీ హయంలో రుజువైంది. ఏపీలో మద్యం ధరలు గణనీయంగా పెంచడం ద్వారా రెవిన్యూ పెంచుకోవడంతో ఆ తర్వాత తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకల్లో కూడా మద్యం ధరలు పెరిగాయి. అయితే తమిళనాడులో మాత్రమే ఏపీతో పోలిస్తే కొద్దిగా ధరలు అధికంగా ఉన్నా కర్ణాటక, తెలంగాణల్లో ధరలు తక్కువే ఉన్నాయి.ఈ క్రమంలో కొత్తగా రూ.99 బ్రాండ్‌ను తీసుకొచ్చిన మిగిలిన బ్రాండ్ల ధరలను మాత్రమే పాత ధరలనే కొనసాగించింది. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. జనం జగన్ బాటలోనే చంద్రబాబు ప్రభుత్వం నడుస్తోందని గొణుక్కుంటూ మద్యం కొనుగోలు చేస్తున్నారు. దీనిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. మద్యం ధరలపై ఇప్పటికే రిటైర్డ్ జడ్జి ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ నివేదిక రావడానికి ముందే ధరలు తగ్గుముఖం పట్టడం చర్చనీయాంశంగా మారింది. .రాష్ట్రంలో మద్యం ధరలను తగ్గించడానికి మూడు పాపులర్ కంపెనీలు ముందుకు వచ్చాయి. ప్రముఖ సంస్థల ప్రతిపాదనలకు ఎక్సైజ్ శాఖ వాటి ఆమోదం తెలిపింది. తగ్గించిన ధరలను అమల్లోకి తెస్తూ పది రోజుల క్రితం ఉత్తర్వులు విడుదల అయ్యాయి. ప్రస్తుతం దుకాణాల్లో పాత ఎమ్మార్పీలతో ఉన్న బాటిళ్లను ఆ ధరలకే విక్రయిస్తారు. కొత్తగా వచ్చే స్టాకును తగ్గించిన ధరలతో అమ్ముతారు. ఏపీలో గత ఐదేళ్లలో ప్రముఖ బ్రాండ్ల విక్రయాలకు అవకాశం ఉండేది కాదు. తాజాగా అన్ని బ్రాండ్లను విక్రయించుకోడానికి అనుమతిస్తున్నారు.ధరలు తగ్గిన బ్రాండ్లలో మాన్షన్ హౌస్ ఒకటి. ఏపీలో ప్రముఖ సినీనటుడి అభిమాన బ్రాండుగా గుర్తింపు ఉంది. 2019లో టీడీపీ ప్రభుత్వం గద్దె దిగే సమయానికి మాన్షన్ హౌస్ క్వార్టర్ రూ.110 ఉన్న మద్యాన్ని వైసీపీ హయంలో ఓ దశలో రూ.300కు విక్రయించారు. పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ధరలు తగ్గించి చివరకు రూ.220కు ఫిక్స్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అవే ధరలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం మాన్షన్ హౌస్ బ్రాందీ క్వార్టర్ ధర రూ.220 నుంచి రూ.190కి తగ్గింది. అదే బ్రాండ్ హాఫ్ బాటిల్ ధర రూ.440 నుంచి రూ.380కి, ఫుల్ బాటిల్ ధర రూ.870 నుంచి రూ.760కి తగ్గించారు. 2019 జూన్ నాటికి మాన్షన్ హౌస్ 760 ఎంఎల్ బాటిల్ రూ.430 ఉండేది. వన్ లీటర్ బాటిల్ రూ.490కు విక్రయించేవారు.రాయల్ చాలెంజ్ సెలెక్ట్ గోల్డ్ విస్కీ క్వార్టర్ ధర రూ.230 నుంచి రూ.210కి తగ్గింది. ఇదే బ్రాండ్ ఫుల్ బాటిల్ ధర రూ.920 నుంచి రూ.840కి తగ్గించారు. యాంటిక్విటీ బ్లూ విస్కీ ఫుల్ బాటిల్ ధర రూ.1600 నుంచి రూ.1400కు తగ్గింది. ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు కాగితాలకే పరిమితం కావడంపైరాష్ట్ర వ్యాప్తంగా కొత్త ధరలు అమల్లోకి వచ్చాయి.

### కొత్త ధరలపై కొనసాగుతున్న ఉత్కంఠ?

ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఆర్నెల్లు దాటింది. మద్యం ధరల తగ్గింపు మాటటుంచితే ప్రైవేట్ దుకాణాల ఏర్పాటుతో ప్రభుత్వ ఆదాయం కూడా కోల్పోయిందనే విమర్శలు ఉన్నాయి. మద్యం ధరలపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ప్రభుత్వం ఓ కమిటీని నియమించింది. త్వరలో ఈ కమిటీ అన్ని బ్రాండ్ల కంపెనీలతో చర్చించి ధరల సవరణపై సిఫారసు చేయనుంది. అందుకు అనుగుణంగా కొత్త ధరలు అమల్లోకి వస్తాయి. కమిటీ నిర్ణయించక ముందే కొన్ని బ్రాండ్లు రేట్లు తగ్గించుకుంటున్నాయి. మరో రెండు ప్రముఖ బ్రాండ్ల మద్యం ధరలు రెండు మూడు రోజుల్లో ధరలు తగ్గించనున్నాయి.హైకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో మద్యం ధరల సవరణ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ కమిటీ అన్ని కంపెనీలతో ధరల సవరణపై చర్చలు జరపనుంది. బాటిల్ తయారీకి ఎంత ఖర్చు అవుతుంది? ప్రభుత్వానికి వచ్చే ఆదాయంతో పాటు ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్న ధరలను పరిశీలించనుంది. ఏపీ, తెలంగాణలో విక్రయించే బ్రాండ్ల ధరల్లో భారీ వ్యత్యాసాలుంటే వాటిని ప్రశ్నించే అవకాశం ఉంది. ముందు జాగ్రత్తగా ధరలు తగ్గిస్తున్నాయని చెబుతున్నారు.

# ఆరుదశల్లో ఫించన్ల వడపోత

**నెల్లూరు,** ఆంధ్రప్రదేశ్‌లో పింఛన్‌లు అందుకుంటున్న అనర్హులకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. పైలట్ ప్రాజెక్టు కింద మూడు జిల్లాల్లో సర్వే చేస్తోంది. పింఛన్ కోసం అడ్డదారుల్లో తప్పుడు సర్టిఫికేట్లు ఇచ్చినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీటికి చెక్ పెట్టి నిజమైన అర్హులకే పింఛన్లు అందేలా చర్యలు తీసుకోనున్నారు అధికారులు. ఏపీలో వైకల్యం ఉన్న వారికి 15 వేల రూపాయలు పింఛన్ అందిస్తోంది ప్రభుత్వం. అందుకే ఇందులో ఇప్పటి వరకు ఉన్న అనర్హులను తగ్గించే ప్రయత్నాల్లో ఉంది. గత ప్రభుత్వ హయాంలో తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో పింఛన్ పొందుతున్న వాళ్లు చాలా మంది ఉన్నారని అనుమానిస్తోంది. కార్లు, భూములు ఉన్నవాళ్లు, విదేశాల్లో ఫ్యామిలు స్థిరపడినా ఇక్కడ పింఛన్ అందుకుంటున్న వాళ్లు వేలల్లో ఉన్నారు. అలాంటి వారిని ఏరివేయనున్నారు. ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఆరు దశల్లో వివరాలు సేకరిస్తున్నారు. అర్హులు పింఛన్ కోల్పోయి విమర్శలు రాకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందుకే ఆరు దశల్లో వడపోత చేపడుతోంది.

ముందుగా అధికంగా భూమి ఉన్నా, ఫోర్ వీలర్ కలిగి ఉన్నా, ఐటీ కడుతున్నా, ప్రభుత్వ పింఛన్ పొందుతున్నా, అధిక విద్యుత్ వినియోగిస్తున్నా అనర్హులుగా చేస్తారు. తర్వాత దశలో వైకల్య ధ్రువీకరణ పత్రాలు పరిశీలిస్తారు. ఈ క్రమంలో ఫిల్టర్ చేసిన జాబితాపై గ్రామంలోనే సభలు నిర్వహించి అర్హులను ప్రకటిస్తారు.ఇలా వివిధ దశల్లో ఫిల్టర్ చేసిన జాబితాను కలెక్టర్‌కు అందజేస్తారు. రాష్ట్రంలోని పలు గ్రామపంచాయితీలను ఎంపిక చేసింది ప్రభుత్వం. అక్కడ పైలెట్ ప్రాజెక్టు కింద నిర్వహించే సర్వేలో వచ్చిన ఫలితాలు ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా సర్వే చేస్తారు. లోటు పాట్లు సరి చేసుకొని చర్యలు తీసుకుంటారు. సచివాలయ సిబ్బందిని బృందాలుగా చేసి ఒక్కో టీంకు 40 మంది వివరాలు సేకరించేలా ఆదేశాలు ఇచ్చారు. పింఛన్ల సర్వే కోసం ప్రత్యేకంగా మొబైల్ యాప్‌ను రూపొందించారు. అందులోనే వివరాలు నమోదు చేస్తున్నారు. ఎంపీడీవోలు ఈ సర్వే బృందాలకు పర్యవేక్షణ అధికారులుగా ఉంటారు. ఇందులో అనర్హులను గుర్తించి జనవరి నుంచి వారి పింఛన్ నిలిపేస్తారు. ఎందుకు పింఛన్ ఆపేస్తున్నారో వాళ్లకు లేఖ రూపంలో తెలియజేస్తారు. వాటిని పరిశీలించి వాటికి తగ్గట్టుగా ధ్రువపత్రాలు సమర్పిస్తే మళ్లీ పరిశీలించి పింఛన్ పునరుద్ధరిస్తారు. తిరుపతిలోని జీవకోనను ఎంపిక చేశారు. తిరుపతి జిల్లాలో 31 వేల 153 మంది దివ్యాంగ పింఛన్ అందుకుంటున్నారు. చిత్తూరు జిల్లా ముత్తుకూరు గ్రామపంచాయతీలో కూడా సర్వే చేస్తున్నారు. వైఎస్ఆర్ జిల్లా చాపాడు మండలం లక్ష్మీపేట, అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం ఈటూమార్పురం సచివాలయం పరిధిలో పింఛన్‌లపై సర్వే చేస్తున్నారు

# మౌనికకు మద్దతుగా దిగనున్న అఖిల

**కర్నూలు :** మంచు కుటుంబంలో ఏర్పడిన వివాదాలు అది వారి కుటుంబ సమస్య నుంచి ఇంకా పెద్దగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే మోహన్ బాబు మనోజ్ భార్య భూమా మౌనికతో పాటు పిల్లలను ఈ విషయంలోకి తీసుకు వచ్చారు. అంతే కాదు మనోజ్, మౌనిక దంపతులకు అన్యాయం జరుగుతోందన్న అభిప్రాయం భూమా వర్గీయుల్లో ఏర్పడటం సహజమే. అందుకే భూమా వర్గం ఈ విషయంలో ఇన్వాల్వ్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న ప్రచారం జరుగుతోంది. మంచు మనోజ్ భార్య భూమా మౌనిక ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్ ఫ్యాక్షన్ నేపథ్యం ఉన్నది. భూమా నాగిరెడ్డి, భూమా శోభా నాగిరెడ్డి అంటే రాష్ట్రంలో పేరున్న నేతలు నాగిరెడ్డి అనారోగ్యంతో శోభానాగిరెడ్డి ప్రమాదంలో చనిపోవడంతో చిన్న వయసులోనే భూమా అఖిలప్రియ రాజకీయాల్లోకి రావాల్సివచ్చింది. తండ్రి ఉన్నప్పుడు తండ్రి చాటున రాజకీయం చేసినా తర్వాత తండ్రి వర్గాన్ని నడిపించడంలో సక్సెస్ అయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన ఓ భూవివాదంలో ఆమె కొంత మంది ప్రముఖుల్ని కిడ్నాప్ చేయించారన్న ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఈ కేసులో జైలుకు కూడా వెళ్లారు.అయితే భూమా అఖిలప్రియ ఎప్పుడూ తగ్గలేదు. తన తండ్రిని మరిపించే రాజకీయాలు చేస్తున్నారు. భూమా అఖిలప్రియ సోదరి మౌనిక. అఖిలప్రియ కోసం మౌనిక రాజకీయ ప్రచారం కూడా చేస్తారు.

ఇప్పుడు తన సోదరికి మెట్టినింట్లో అన్యాయం జరుగుతోందంటే ఆమె ఖచ్చితంగా రంగంలోకి దిగుతారని అనుకోవచ్చు. ఇప్పటి వరకూ వారి ఫ్యామిలీ ఇష్యూను వారు పరిష్కరించుకుంటారని.. తాము జోక్యం చేసుకుంటే ఇంకా ఎక్కువ సమస్యలు వస్తాయని సైలెంట్ ఉన్నారు. కొంత మంది భూమా వర్గీయుల్ని మాత్రం.. మనోజ్ ఇంటి వద్ద సెక్యూరిటీగా ఉండేందుకు పంపారని అంటున్నారు. ఇప్పుడు వివాదం ముదరడంతో ఇక నేరుగా ఫ్యాక్షన్ స్టైల్లో మోహన్ బాబు ఫ్యామిలీతో భూమా వర్గం డీల్ చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మంచు మనోజ్ ఇప్పటికి తాము ఆత్మగౌరవ పోరాటం చేస్తున్నామని అంటున్నారు. తన భార్య, బిడ్డల రక్షణ కోసమే మాట్లాడుతున్నానని .. పోరాటం చేస్తున్నానని చెబుతున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు ఆయన నుంచి గెంటేశారు. ఈ సమయంలో ఆయన వెనక్కి తగ్గలేరు. తాడో పేడో తేల్చుకునేందుకు సిద్ధమయ్యే అవకాశం ఉంది.తన భార్య తరపున పొలిటికల్.. ఫ్యాక్షన్ వర్గం పవర్ ను వాడుకుంటే మోహన్ బాబు ఫ్యామిలికీ చాలా సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇలాంటి సమస్యలు ఉన్నాయన్న భయం పోలీసులకు ఆయన రాసిన లేఖలో స్పష్టమయిందని అనుకోవచ్చు. మొత్తంగా కుటుంబ గొడవలు ఫ్యాక్షన్ వైపు వెళ్తే మరింత సంచలనం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# మళ్లీ జనసేన గూటికి అవంతి

**విశాఖపట్టణం :** వైసీపీ నేత, మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ పార్టీకి రాజీనామా చేశారు. అయితే ఆయన రాజీనామా చేయడానికి బలమైన కారణాలు ఉన్నాయంటున్నారు. అందుకే పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారని తెలిసింది. అధికారం కోల్పోయిన తర్వాత అవంతి శ్రీనివాస్ ఆరు నెలల నుంచి కారణాల కోసం వెతుక్కుంటున్నారు. అయితే జగన్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా వైసీపీ అధినేత జగన్ ఆందోళనలకు పిలుపునివ్వడం తనకు నచ్చలేదని ఆయనచెప్పారు. అందులో నిజం లేదు. నిజానికి గతంలోనూ చంద్రబాబు అప్పటి వైసీపీ ప్రభుత్వంపై నెల రోజులు గడవక ముందే జనంలోకి వచ్చిన విషయాన్ని అవంతిశ్రీనివాస్ మర్చిపోయినట్లుంది. చెప్పిన కారణం కూడా ఎవరూ నమ్మేట్లు లేదు.అయితే తాను ఐదేళ్ల పాటు రాజకీయాలకు దూరంగా ఉంటానని అవంతి శ్రీనివాస్ చెప్పడం కూడా సత్యదూరమేనని అంటున్నారు. ఎందుకంటే ఆరు నెలల నుంచి ఆయన జనసేనలోకి వెళ్లేందుకు ప్రయత్నాలు ప్రారంభించారంటున్నారు. 2014 ఎన్నికల్లో అవంతి శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ నుంచి పార్లమెంటు సభ్యుడిగా గెలిచారు. అంతకు ముందు ప్రజారాజ్యం పార్టీలోనూ ఆయన 2009 లో ఎమ్మెల్యేగా ప్రజారాజ్యం పార్టీ నుంచి ఎన్నికయ్యారు. ముత్తం శెట్టి శ్రీనివాస్ ఇప్పుడు వైసీపీకి రాజీనామా చేయడానికి గల ప్రధాన కారణం త్వరలోనే జనసేనలో చేరేందుకు ఆయన సిద్ధమయ్యారని, జనసేన నాయకత్వం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెబుతున్నారు. అవంతి శ్రీనివాస్ బలమైన రాజకీయనాయకుడు, ఆర్థికంగా, సామాజికపరంగా కూడా బలవంతుడు కావడంతో ఆయన చేరికకు ఎవరూ పెద్దగా అభ్యంతరం తెలిపే అవకాశం లేదు. టీడీపీలో చేరాలంటే అక్కడ గంటా బ్యాచ్ అడ్డంపడే అవకాశముంది. అదే జనసేనలో తనకు తిరుగుండదని అవంతి శ్రీనివాస్ లెక్కలు వేసుకున్నారు. తాను జనసేనలో చేరితే మరోసారి భీమిలి నియోజకవర్గం నుంచిగెలిచే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని భావిస్తున్నారు. కూటమి పార్టీల అభ్యర్థిగా తాను భీమిలీ టిక్కెట్ ను తెచ్చుకోగలిగితే గ్యారంటీ గెలుపు అని నమ్మకంతో ఉన్నారు. అందుకే ఆయన జనసేన నేతలకు దగ్గరగయ్యారంటున్నారు. త్వరలోనే ఆయన పవన్ కల్యాణ్ ను కూడా కలిసే అవకాశముందని తెలిసింది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి విడత మంత్రివర్గంలో అవంతి శ్రీనివాస్ చోటు దక్కింది. అప్పుడు పార్టీ, అధినేత ఇద్దరూ మంచిగానే కనిపించారు. కానీ విస్తరణలో ఆయన మంత్రి పదవిని కోల్పోయారు. ఆయనకు విశాఖ లోనే గుడివాడ అమరనాథ్ పోటీ ఉన్నారు. వైసీపీలోనే కొనసాగితే తనకు పదవులు భవిష్యత్ లో రావన్న నమ్మకం ఆయనలో ఎక్కువయిందంటున్నారు. అదే సమయంలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను కాదని, శ్రీకాకుళం జిల్లా నుంచి బొత్స సత్యనారాయణను అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల కూడా అవంతి శ్రీనివాస్ అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది. అప్పటి నుంచే పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. వైసీపీలో తనకు భవిష్యత్ లేదని భావించిన అవంతిశ్రీనివాస్ తన దారి తాను చూసుకున్నాడు.

# అమరావతికి భారీగా నిధులు

**విజయవాడ :** అమరావతిని అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం పట్టుదలగా ఉంది. ముఖ్యంగా సీఎం చంద్రబాబుకు అమరావతి డ్రీమ్ ప్రాజెక్టు. కానీ.. నిధులు భారీగా అవసరం అవుతున్నాయి. దీంతో ప్రభుత్వం వివిధ సంస్థలు, బ్యాంకులను రుణాలు అడిగింది. తాజాగా ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ భారీగా రుణం మంజూరు చేసింది.అమరావతి అభివృద్ధికి సంబంధించి కీలక అప్‌డేట్ ఇది. అవును.. రాజధాని అభివృద్ధి కోసం ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు భారీగా నిధులు మంజూరు చేసింది. అమరావతిని గ్రీన్ అండ్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడానికి రుణం మంజూరు చేసినట్టు ఏడీబీ స్పష్టం చేసింది. మొత్తం 121.97 బిలియన్ల జపనీస్ యెన్‌లను మంజూరు చేసినట్టు ఏడీబీ వెల్లడించింది.రాజధాని నిర్మాణానికి నిధులను సమకూర్చుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. నిధులు సమకూర్చుకునేందుకు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. ఈ నేపథ్యంలో.. వివిధ బ్యాంకుల నుంచి రూ. 15 వేల కోట్లు రుణం తీసుకునేలా వెసులుబాటు కల్పిస్తూ.. కేంద్రం బడ్జెట్‌లో ఆమోదం తెలిపింది. రూ. 15,000 కోట్లలో ప్రపంచబ్యాంకు, ఏడీబీ కలిసి రూ. 13,500 కోట్లను రుణంగా ఇస్తున్నాయి. మిగతా మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూర్చనుంది. రూ. 13,500 కోట్ల రుణాన్ని ఐదేళ్లపాటు చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఐదేళ్ల తర్వాత చెల్లింపు మొదలవుతుంది. ఆరు నెలలకు ఒక వాయిదా చొప్పున 23 సంవత్సరాలపాటు రుణం చెల్లించాలి.ఈ నిధులతో ప్రభుత్వం కీలక పనులు చేపట్టనుంది. అమరావతి ప్రాంతాన్ని గ్రోత్ హబ్‌గా తీర్చిదిద్దడానికి, ఆ ప్రాంత వాసుల జీవన ప్రమాణాలు పెంచడానికి, ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి, ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇచ్చిన రైతులకు మేలు చేయడానికి, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడానికి ఈ నిధులను ప్రభుత్వం వినియోగించనుంది.ఈ రుణం మంజూరుపై ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఇండియా కంట్రీ డైరెక్టర్ మియో ఓకా కీలక వ్యాఖ్యలు చేశారు. గ్రీన్ ఫీల్డ్ నగరాలను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయిస్తున్నట్టు వివరించారు. భవిష్యత్తులోను మరిన్ని నగరాల అభివృద్ధి జరగబోతోందని.. వాటికి అమరావతి రోల్ మాడల్‌లో మారబోతోందని వ్యాఖ్యానించారుగ్రీన్ అండ్ స్మార్ట్ సిటీ అభివృద్ధిలో భాగంగా.. ముఖ్యంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. పచ్చని ప్రదేశాలు ఉండేలా చూస్తారు. నీరు, పారిశుద్ధ్య సేవలు, తక్కువ కార్బన్ రవాణా సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తారు. వరద ప్రమాదాలను తగ్గించడానికి డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరుస్తారు. పెట్టుబడిదారులను తీసుకురావడంలో ప్రభుత్వానికి మద్దతు ఇస్తారు. ప్రైవేట్ పెట్టుబడిని సృష్టించి మహిళలు, యువతకు ప్రయోజనం చేకూర్చే కొత్త ఉద్యోగాలను సృష్టిస్తారు.

# ట్రెండింగ్‌లో పవన్....

**విజయవాడ :** పవన్ కళ్యాణ్.. ఈ పేరు వింటే తెలుగు సినీ ఇండస్ట్రీ, ఏపీ రాజకీయాలు షేక్ అవుతాయి. తాజాగా పవన్ పేరుతో గూగుల్ సెర్చ్ ట్రెండ్ మారుమోగుతోంది. ఏపీ, తెలంగాణ, ఇండియానే కాదు.. ఇతర దేశాల్లోనూ పవన్ గురించి సెర్చ్ చేస్తున్నారు. ఇప్పుడు ఈ విషయం వైరల్ అవుతోంది.గూగుల్ సెర్చ్ ట్రెండ్స్ ప్రకారం.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇంటర్నేషనల్ ఫిగర్ అయ్యారు. 2024లో ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా కొందరు వ్యక్తుల గురించి ఎక్కువగా గూగుల్‌లో సెర్చ్ చేశారు. నటులకు సంబంధించి అమెరికన్ హాస్యనటుడు మైకా కాట్ విలియమ్స్ తర్వాత పవన్ నిలిచారు.ఏపీ ఎన్నికల సమయంలో పవన్ చేసిన ప్రచారం, మేలో డిప్యూటీ సీఎంగా ఆయన నియామకం సందర్భంలో.. భారతదేశం, నేపాల్, కువైట్, యూఏఈ, ఖతార్‌లలో ఎక్కువమంది పవన్ గురించి సెర్చ్ చేశారు. ఇటీవల కాకినాడ ఓడరేవును సందర్శించినప్పుడు ఆయన చేసిన సీజ్ ద షిప్.. కామెంట్ విపరీతంగా ట్రెండ్ అయ్యింది.ఏపీలోని తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా డెల్టా, తెలంగాణలోని భద్రాచలం ప్రాంతాల్లో పవన్ గురించి ఎక్కుమంది సెర్చ్ చేశారు. ముఖ్యంగా పవన్ అప్ కమింగ్ మూవీ హరి హర వీర మల్లు టీజర్ విడుదల సందర్భంగా ఎక్కువమంది సెర్చ్ చేశారు.పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యాక.. 'పవన్ కళ్యాణ్ పోర్ట్‌ఫోలియో' ఏంటని గూగుల్‌లో ఎక్కువ సెర్చ్ జరిగింది. గూగుల్ ట్రెండ్స్ ప్రకారం.. పీకే మంత్రిత్వ శాఖకు సంబంధించి అత్యధికంగా శోధించారు.ఇండియాలో వినేష్ ఫోగట్, నితీష్ కుమార్, చిరాగ్ పాశ్వాన్, హార్దిక్ పాండ్యా గురించి ఎక్కువమంది సెర్చ్ చేశారు. వారి తర్వాత పవన్ కళ్యాణ్ గురించే గూగుల్‌లో ఎక్కువ సెర్చ్ జరగడం విశేషం.

# గవర్నర్ ఆమోదం..

## – కేటీఆర్ అరెస్ట్ కు లైన్ క్లియర్...?

**హైదరాబాద్ :** తెలంగాణలో అధికారం పోయి బీఆర్ఎస్ ఏడాది గడిచింది. కాకపోతే తొలి ఏడాది ఆ పార్టీకి ఎలాంటి చిక్కులు రాలేదు. అసలు సమస్యలు రెండు లేదా మూడో ఏడాదిలో ఉంటాయని అంటున్నారు కొందరు నేతలు. ఎందుకుంటే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతి ఆరోపణలపై విచారణ జరుగుతోంది.మిగతా కేసు విషయం కాసేపు పక్కనబెడితే, ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్ అడ్డంగా ఇరుక్కున్నారన్నది అధికార పార్టీ నేతల మాట. లేటెస్ట్‌గా కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు గవర్నర్ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చినట్టు పొలిటికల్ సర్కిల్స్‌లో జోరుగా ప్రచారం సాగుతోంది.ప్రభుత్వం పంపిన దస్త్రానికి రెండు రోజుల కిందట గవర్నర్ ఆమోద ముద్ర వేశారట. దీంతో కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు మార్గం సుగమమైంది. కేటీఆర్‌తోపాటు అప్పటి పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ ఇందులో ఇరుక్కునే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయటఅసలేం కేసు వ్యవహారం ఏంటి? బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేస్ నిర్వహించారు. దీనికి సంబంధించి నిధుల అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం నుంచి గానీ, ఆర్బీఐ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఓ విదేశీ కంపెనీకి అప్పటి ప్రభుత్వం నిధులు చెల్లించింది.దాదాపు 46 కోట్ల రూపాయలు విదేశీ కరెన్సీ రూపంలో చెల్లించింది అప్పటి మున్సిపల్ శాఖ. అయితే చెల్లింపుల్లో ఇటు హెచ్ఎండీఏ బోర్డు నుంచి అనుమతి పొందలేదు. అలాగే అప్పటికే కేసీఆర్ కేబినెట్ లో ప్రస్తావించలేదు. ఒక విదేశీ సంస్థకు నిధులు ఇవ్వాలంటే ఆర్బీఐ నుంచి ఖచ్చితంగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.ఆ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చేసింది అప్పటి కేసీఆర్ సర్కార్. కొత్తగా వచ్చిన రేవంత్ సర్కార్ దీనిపై ఫోకస్ చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో అక్టోబరులో ఏసీబీ.. ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడం జరిగిపోయింది. గవర్నర్‌ను రేవంత్ సర్కార్ సంప్రదించడం జరిగిపోయింది. లేటెస్ట్‌గా గవర్నర్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు అంతర్గత సమాచారం. రేపో మాపో ఆ కేసు స్పీడ్ అందుకోనుంది. మొత్తానికి రాబోయే రోజుల్లో కేటీఆర్‌కు ఇబ్బందులు తప్పవన్నమాట.

# సుందరవల్లి రాజసం



ఆ మధ్య తెలుగు సినిమాలకు కాస్త బ్రేక్‌నిచ్చిన కన్నడ భామ నభా నటేష్ ప్రస్తుతం బిజీగా మారింది. ఇటీవలే 'డార్లింగ్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించింది. ఆమె నిఖిల్ సరసన కథానాయికగా నటిస్తున్న తాజా చిత్రం 'స్వయంభూ'. భరత్ కృష్ణమాచారి దర్శకుడు. భువన్, శ్రీకర్ నిర్మాతలు. పీరియాడిక్ వార్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో హీరో నిఖిల్ వారియర్ పాత్రలో కనిపించనున్నాడు. ఇదిలా వుండగా గురువారం కథానాయిక నభా నటేష్ జన్మదినం. ఈ సందర్భంగా సుందరవల్లి అనే పాత్రలో నభా నటేష్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. కథాగమనంలో సుందరవల్లి పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని, రాజసం కలబోసిన మహారాణిగా ఆకట్టుకుంటుందని చిత్ర బృందం పేర్కొంది. ప్రస్తుతం 'స్వయంభూ' చిత్రీకరణ జరుపుకుంటున్నది.

ఈ చిత్రానికి సంగీతం: రవి బస్రూర్, రచన-దర్శకత్వం: భరత్ కృష్ణమాచారి.

# అల్లు అర్జున్ ఇంటికి వెళ్లిన చిరంజీవి



ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద పుష్ప 2 విడుదల రోజున జరిగిన ఘటనకు సంబంధించి కథానాయకుడు అల్లు అర్జున్ అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. అరెస్ట్ అనంతరం బన్నీని పోలీసులు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేస్తున్నారు. స్టేట్‌మెంట్ రికార్డు అనంతరం అతడిని వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించనున్నట్లు తెలిసింది. వైద్య పరీక్షల అనంతరం నాంపల్లి కోర్టు ముందు హాజరుపర్చనున్నారు. ఈ మేరకు అల్లు అర్జున్‌ను రిమాండ్‌కు తరలించేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే అల్లు అర్జున్ కోసం ఇప్పటికే తన తండ్రి అల్లు అరవింద్‌తో పాటు తమ్ముడు అల్లు శిరీష్ కూడా చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విషయం తెలిసిన మెగాస్టార్ చిరంజీవి కూడా అల్లు అర్జున్ కోసం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు బయలుదేరగా.. చిరంజీవి వస్తే.. ట్రాఫిక్ సమస్యలతో పాటు అతడిని చూడడానికి జనాలు రానుండటంతో అతడిని పోలీస్ స్టేషన్‌కు రావొద్దని అభ్యర్థించినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే స్టేషన్‌కు రాకుండా అల్లు అర్జున్ ఇంటికి వెళ్లాడు చిరంజీవి. విశ్వంభర షూటింగ్‌లో ఉన్న చిరు ఈ విషయం తెలియగానే షూటింగ్ మధ్యలో ఆపి బన్నీ ఇంటికి వచ్చినట్లు తెలుస్తుంది. చిరంజీవితో పాటు అతడి భార్య సురేఖ కూడా రాగా.. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి.

# సంక్రాంతికి మీ ఇంటికొస్తున్నాం

**- విక్టరీ వెంకటేశ్**




క్లాస్, మాస్, కామెడీ, ఫ్యామిలీ.. ఇలా అన్ని జోనర్లలో సినిమాలు చేస్తూ కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్. తనదైన కామిక్ స్టైల్ ఆఫ్ యాక్షన్‌తో ఎంటర్‌టైన్ చేసే వెంకీమామ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ఇండస్ట్రీ ప్రముఖులు, అభిమానులు, మూవీ లవర్స్, ఫాలోవర్లు వెంకీ మామకు బర్త్ డే విషెస్ తెలియజేస్తున్నారు. తాజాగా అనిల్ రావిపూడి టీం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ సంక్రాంతికి వస్తున్నాం నుంచి మీను సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. మీనాక్షి చౌదరి గురించి ఈ పాట ఉండబోతున్నట్టు ప్రోమో చెబుతోంది. సాంగ్‌లో వెంకీ పోలీసాఫీసర్‌గా సూపర్ స్టైలిష్‌గా కనిపిస్తూ ఘర్షణ సినిమాను మరోసారి గుర్తుకు తెస్తున్నాడు. ఇప్పటికే గోదారి గట్టు మీద రామసిలకవే.. ఓ.. గోరింటాకెట్టుకున్న సందమామవే అంటూ సాగే ఫస్ట్ సింగిల్‌కు నెట్టింట సూపర్ రెస్పాన్స్ వస్తోంది. భాస్కర భట్ల రాసిన ఈ పాటను రమణ గోగుల, మధుప్రియ పాడగా.. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించాడు. ఈ మూవీ 2025 సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంలో పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే, కోలీవుడ్ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ట్రయాంగిల్ క్రైమ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు.

# కన్నడ నటుడు దర్శన్ బిగ్ రిలీఫ్

**- బెయిల్ మంజూరు చేసిన కోర్టు**



రేణుకాస్వామి హత్యకేసులో పాపులర్ కన్నడ స్టార్ యాక్టర్ దర్శన్ అతడి స్నేహితురాలు నటి పవిత్రగౌడతోపాటు 16 మందిని అరెస్ట్ చేయగా.. వీరంతా జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసులో దర్శన్‌కు భారీ ఉపశమనం లభించింది. కర్ణాటక హైకోర్టు దర్శన్‌కు రెగ్యులర్ బెయిల్ మంజూర్ చేసింది. ఈ కేసులో దర్శన్‌తోపాటు పవిత్ర గౌడ సహా ఆరుగురికి బెయిల్ మంజూరు చేసింది. అక్టోబర్ 30న వెన్నెముక సర్జరీ నిమిత్తం దర్శన్‌కు హైకోర్టు ఆరు వారాలపాటు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈ మేరకు ప్రస్తుతం దర్శన్ బెయిల్‌పై బయట ఉన్నాడు. అయితే తాజాగా రెగ్యులర్ బెయిల్ ఇవ్వడంతో భారీ ఊరట లభించినట్టైంది

# పవన్ ఓజీలో జపనీస్, థాయ్ యాకర్లు




టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ ఓజీ. సుజిత్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ప్రస్తుతం షూటింగ్ దశలో ఉండగా.. థాయ్‌లాండ్, బ్యాంకాక్‌లో షూటింగ్ లొకేషన్ స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా సినిమాటోగ్రఫర్ రవి కే చంద్రన్ ఆసక్తిక వార్తను సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నాడు. ఈ చిత్రంలో పాపులర్ జపనీస్ నటుడు కజుకి కిటముర, ప్రముఖ థాయ్ యాక్టర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఓజీ సినిమాటోగ్రఫర్ రవి కే చంద్రన్ వారితో దిగిన ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేశాడు. ఇంతకీ ఈ క్రేజీ యాక్టర్లు ఓజీలో ఎలాంటి పాత్రల్లో కనిపించబోతున్నారన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పుడీ వార్తతో సినిమాపై హైప్ మరింత పెరిగిపోతుంది. ఈ చిత్రంలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంకా ఆరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. శ్రియారెడ్డి కీలక పాత్రలో నటిస్తుంది. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. డీవీవీ ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు. మేకర్స్ చాలా కాలం క్రితం లాంచ్ చేసిన ఓజీ .. పవన్ కల్యాణ్ పూర్తిగా నయా అవతార్‌లో చూపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు.

# మోహన్‌బాబు ముందస్తు పిటిషన్ వాయిదా



టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబు తెలంగాణ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. జల్‌పల్లిలో ఉన్న తన నివాసంలో జర్నలిస్టుపై దాడి ఘటనకు సంబంధించి ఆయనపై పహాడీ షరీష్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో మొదట మోహన్ బాబుపై 118(1) బీఎన్ఎస్ సెక్షన్ కింద కేసు నమోదయ్యింది. అనంతరం లీగల్ ఒపీనియన్ తీసుకున్న పహాడీ షరీఫ్ పోలీసులు గురువారం నాడు 109 సెక్షన్ కింద హత్యాయత్నం కేసు కూడా నమోదు చేశారు. అయితే ఈ కేసుకు సంబంధించి హైకోర్ట్‌లో మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేసిన విషయం తెలిసిందే. పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా ఆదేశాలు ఇవ్వాలని ఈ పిటిషన్‌లో పేర్కొన్నాడు. కాగా.. ఈ పిటిషన్‌ను నేడు విచారించిన ధర్మాసనం పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా, అరెస్టు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలన్న మోహన్ బాబు అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. అలాగే ఈ పిటిషన్‌కు సంబంధించి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

# గూస్‌బంప్స్ తెప్పిస్తున్న డాకు మహారాజ్



బాబీ దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ హీరోగా నటిస్తోన్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109గా వస్తోన్న ఈ చిత్రంలో బాలకృష్ణ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. సంక్రాంతి కానుకగా 2025 జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీ ఫస్ట్ సింగిల్ ప్రోమోను విడుదల చేశారు. దేగ దేగ దేగ.. అంటూ సాగుతున్న ప్రోమో గూస్ బంప్స్ తెప్పిస్తోంది. అనంత్ శ్రీరామ్ రాసిన ఈ పాటను నకాశ్ అజీజ్ పాడాడు. బాలకృష్ణ గండ్రగొడ్డుళ్లు పట్టుకొని సమరంలో ఉన్న లుక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది.

ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మేకర్స్ యూఎస్ఏ టెక్సాస్‌లోని డల్లాస్‌లో 2025 జనవరి 4న %uవఙుం ుతీబర్ జఖ ుప్తమ్ఘ్తీవ%లో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నట్టు ఇప్పటికే ప్రకటించారు.